నమస్తే తెలంగాణ

ఖమ్మం

వాతావరణం
గరిష్ఠం 31⁰
కనిష్ఠం 14⁰

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntkhammam.com పేజీలు : 20



ముత్తారంలో పూర్తికావస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు..

ముత్తారానికి డబుల్ కళ..

- గ్రామంలో నిర్మాణం పూర్తికావస్తున్న 20 డబుల్ బెడ్‌రూం ఇళ్లు
- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ షురూ.. త్వరలో పంపిణీ

5



ఫైళ్లు కదిలేనా..?!



- కేఎంసీలో కొన్ని రోజులుగా పడకేసిన పాలన
- నత్తను తలపిస్తున్న జనన, మరణ ధ్రువపత్రాల జారీ
- అన్ని విభాగాల్లో నిలిచిన దాదాపు రూ. 4కోట్ల చెల్లింపులు
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న వేలాది మంది
- పారిశుధ్యానికే పరిమితమైన కమిషనర్ సందీప్‌కుమార్ ఝూ

ఖమ్మం నగర పాలన పడకేసింది. కమిషనర్‌గా సందీప్‌కుమార్ ఝూ బాధ్యతలు చేపట్టి దాదాపు రెండు నెలలు గడుస్తోంది. అయినా ప్రజలకు, నగరాభివృద్ధికి సంబంధించి ఏ ఒక్క ఫైలూ ముందుకు సాగటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమిషనర్ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నగరంలో పర్యటించి పారిశుధ్యాన్ని పర్యవేక్షించటం, పనివేళల్లో కార్యాలయానికే పరిమితం కావడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇంటి నిర్మాణ అనుమతులు, ఇతరత్రా కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి. కనీసం జనన, మరణ ధ్రువపత్రాలు సైతం సిటిజన్ చార్టర్ ప్రకారం అందించలేక పోతున్నారు. దీంతో నగర ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. –ఖమ్మం, నమస్తేతెలంగాణ

2

స్వచ్ఛంద సహకారం..!

అధికారుల సూచనల మేరకు ఆటోస్టార్టర్లు తొలగిస్తున్న రైతులు

- వాటి స్థానంలో మొబైల్ స్టార్టర్ల ఏర్పాటు..
- దీంతో జల, విద్యుత్ వనరుల ఆదా..
- సత్తుపల్లిలో సర్కారు ఆలోచనకు బాసటగా నిలుస్తున్న అన్నదాతలు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోజుకు 400 నుంచి 500 మెగావాట్ల విద్యుత్ వినియోగం

5



కేసీఆర్ సర్కార్ వ్యవసాయం పట్ల తీసుకుంటున్న పలు సంస్కరణలకు బాసటగా నిలుస్తోంది రైతాంగం.. సంక్షేమ పథకాలకు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతూ ప్రభుత్వంతో అడుగులేస్తోంది.. అధికారుల సూచనలు శ్రద్ధగా వింటూ అమలు చేస్తోంది.. 24గంటల విద్యుత్ సరఫరాకు ఆటంకంగా మారిన ఆటోస్టార్టర్లను తొలగించాలన్న ప్రభుత్వ విన్నపాన్ని తూచా తప్పకుండా పాటిస్తోంది.. వాటి స్థానంలో ఇప్పుడు మొబైల్ స్టార్టర్లు ఏర్పాటు చేసుకుంటూ.. జల, విద్యుత్ వనరులు ఆదా చేసుకుంటూ ఆదర్శంగా నిలుస్తోంది సత్తుపల్లి రైతాంగం.. అంతేకాదు వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించేందుకు ముందడుగు వేస్తోంది..
–సత్తుపల్లి, నమస్తే తెలంగాణ



జీళ్లచెరువులో భగీరథ పనులు పరిశీలిస్తున్న ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి

మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం..

- రాష్ట్రంలోనే వేగంగా ప్రాజెక్టుల నిర్మాణం జరిగిన జిల్లా ఖమ్మం
- 99 నియోజకవర్గాల్లోని 26 సెగ్మెంట్లలో భగీరథ ప్రాజెక్టులు
- 2.72కోట్ల మందికి సురక్షితమైన తాగునీరు
- విలేకరుల సమావేశంలో మిషన్‌భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ సురేందర్‌రెడ్డి
- పాలేరు, జీళ్లచెరువులో పనుల పరిశీలన

17

పడకేసిన పాలన..!

- కేఎంసీలో 30 రోజులుగా కదలని ఫైళ్లు
- నత్తను తలపిస్తున్న జనన, మరణ ధ్రువపత్రాల జారీ
- అన్ని విభాగాల్లో నిలిచిన దాదాపు రూ. 4కోట్ల చెల్లింపులు
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న వేలాది మంది
- పారిశుధ్యానికే పరిమితమైన కమిషనర్ సందీప్‌ఝా

ఖమ్మం, నమస్తే తెలంగాణ : 'మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఐఏఎస్ వస్తున్నరు.. నగరపాలన గాడిలో పడుతుంది.. ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి'.. ఇదీ కొద్దిరోజుల కిందట ఖమ్మంలోని ప్రతిపౌరుడి మనోగతం. అందరూ ఊహించినట్లుగానే సారు వచ్చీరాగానే తన మార్క్ పాలనకు పదును పెట్టారు. పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవిన్యూ, ముట్యేటేషన్ తదితర విభాగాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. కొందరి అధికారుల అవినీతిని బయటకు లాగారు. తనదైన శైలిలో అధికారులకు, ఉద్యోగులకు, కిందిస్థాయి సిబ్బందికి చుక్కలు చూపించారు. అవినీతిపరులకు శ్రీముఖాలు జారీచేసి శభాష్ 'సందీప్' అనిపించుకున్నరు. కాగా సారొచ్చి రెండునెలలు దాటుతున్నా అసలైన పని మొదలుపెట్టలేదు. నగరపాలకంలో ఒక్క ఫైలు ముందుకు కదలని పరిస్థితి. పూర్తిచేసిన అభివృద్ధి పనులకు, కార్యాలయం ఖర్చులకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయలకు బ్రేకులు పడ్డాయి. ఇంటినిర్మాణ అనుమతులు, ఇతరత్రా కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి. కనీసం జనన, మరణ ధ్రువపత్రాలను సైతం సిటిజన్ చార్టర్ ప్రకారం అందించలేకపోతున్నరు. దీంతో నగరప్రజలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. నగరపాలక సంస్థ కమిషనర్‌గా సందీప్‌కుమార్‌ఝా బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు దాటుతున్నది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నగరంలో పర్యటించి పారిశుధ్యాన్ని పర్యవేక్షించటం, పనివేళల్లో కార్యాలయానికే కమిషనర్ పరిమితమైనట్లు విమర్శలు వినిపిస్తున్నవి.

జనన, మరణ ధ్రువపత్రాలూ కష్టమేనా..?

పదేళ్ల కిందట ఖమ్మానికి, ప్రస్తుతానికి ఎంతో వ్యత్యాసం ఉంది. నగరంతోపాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు ప్రసవాల నిమిత్తం ఖమ్మంలోని దవాఖానాలనే ఆశ్రయిస్తున్నరు. వారందరికీ జనన ధ్రువీకరణ పత్రాలు అందించే బాధ్యత నగరపాలకానిదే. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన సిటిజన్ చార్టర్ ప్రకారం కేవలం ఐదురోజుల్లోనే జనన, మరణ ధ్రువపత్రాలను అందించాలి. అంతకుమించి ఆలస్యమైతే సదరు దరఖాస్తుదారుడికి రోజుకు రూ. 50చొప్పుల అపరాధ రుసుం కింద అధికారులు చెల్లించాలి. నగరపాలకంలో ఈ రెండు సర్టిఫికెట్స్‌ను పొందటానికి ప్రజలు కార్యాలయం చుట్టూ నెలల తరబడి ప్రదక్షిణలు చేస్తున్నరు. ముఖ్యంగా సందీప్‌కుమార్‌ఝా బాధ్యతలు స్వీకరించిన తర్వాతనే వీటి జారీ క్లిష్టతరంగా మారిందనే విమర్శలు వస్తున్నాయి.

ఇంటి నిర్మాణ అనుమతుల్లేవ్..

కమిషనర్‌గా సందీప్‌కుమార్‌ఝా బాధ్యతలు స్వీకరించారో నాటినుంచి ఎల్‌ఆర్‌ఎస్‌తోపాటు ఇంటి నిర్మాణ అనుమతుల ఫైళ్లకు బ్రేకులు పడ్డాయి. ఆయన వచ్చినప్పటి నుంచి భవన నిర్మాణ అనుమతికి సంబంధించిన ఒక్క ఫైలుపై కూడా సంతకం పెట్టలేదని సమాచారం. రాష్ట్రంలో ఏ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలో లేని విధంగా ఖమ్మంలో కమిషనర్ కొత్త విధానం తీసుకువచ్చారు. రెవిన్యూ అధికారులు 'అభ్యంతరం లేదు' అని సర్టిఫికెట్ ఇస్తేనే భవననిర్మాణ అనుమతి ఇస్తామని నిబంధనపెట్టారు. సిటిజన్ చార్ట్ ప్రకారం బహుల అంతస్తుల భవనానికి ముప్పై రోజుల్లో, సాధారణ భవనానికి 15రోజుల్లో నిర్మాణ అనుమతులు ఇవ్వాలి. లేదంటే అపరాధ రుసుం కింద దరఖాస్తుదారుడికి రోజుకు రూ. 100చొప్పున సంబంధిత అధికారులు చెల్లించాలి.

ఇంటి పన్నులు, మ్యుటేషన్‌లూ కష్టమేనా..?

గత రెండునెలలుగా ఆస్తి పేరు మార్పిడి(మ్యుటేషన్)కి సంబంధించిన ఒక్క దరఖాస్తును పరిష్కరించలేదనే విమర్శలు వినిపిస్తున్నవి. నగర పరిధిలో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు ఆర్థిక స్తోమత సరిపోని కారణంగా తమకున్న కొద్దిపాటి స్థలంలో రేకులషెడ్లు వేసుకుని జీవనం సాగిస్తుంటారు. వాటికి కరెంట్, లేదా నల్లా కనెక్షన్ తీసుకోవాలంటే ఇంటి పన్ను తప్పనిసరి. ప్రభుత్వం రూపొందించిన సిటిజన్ చార్ట్ ప్రకారం 30 రోజుల్లోపు ఇంటి పన్ను విధింపు పత్రాన్ని ఇవ్వాలి. కేవలం పదిహేను రోజుల్లోనే మ్యుటేషన్ సర్టిఫికెట్ జారీచేయాలి. ఆదిశగా కమిషనర్ ఒక్క అడుగు కూడా వేయలేదని సంబంధిత కార్యాలయ వర్గాలే చెబుతున్నాయి. ఎవరైనా ఉద్యోగి ధైర్యం చేసి అన్నిరకాల డాక్యుమెంట్స్ జతచేసి ఆయన టేబుల్ మీదకు ఫైల్ పంపిన వెంటనే 'రిజక్ట్'అని ఆకుపచ్చ ఇంకుతో అడ్డంగా రాస్తున్నారనే సమాచారం.

నిలిచిన రూ. 4కోట్ల చెల్లింపులు..

నగరపాలకం పరిధిలోని అన్ని విభాగాల్లో కలిపి దాదాపు రూ. 4కోట్లకుపైగా నిధుల చెల్లింపు ప్రక్రియకు బ్రేకులు పడ్డాయని తెలిసింది. అత్యవసర పనులకు, కార్యాలయ అవసరాలకు సైతం నయాపైసా ఖర్చుచేయటం లేదని వినికిడి. ఇంజనీరింగ్ విభాగం విషయానికి వస్తే రూ. 2కోట్ల పైచిలుకు డబ్బులను గుత్తేదారులకు చెల్లించాల్సి ఉంది. పోటీపడి లెస్‌కు వెళ్లి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌లు అనేక కష్టనష్టాల నడుమ పనులు పూర్తిచేసినప్పటికీ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నరనే విమర్శలు వస్తున్నాయి. నగరపాలకం ఒక్కో గుత్తేదారునికి రూ. 20లక్షల నుంచి రూ. 50లక్షల వరకు బకాయిపడ్డది. ఈ క్కలను వారికి అందించిన యంత్రాంగం చేతులు దులుపుకుంది. డబ్బులు రిలీజ్ చేయమని కమిషనర్‌ను అడిగితే తమను కార్యాలయం వైపు రావద్దని హుకుం జారీచేశారని కాంట్రాక్టర్‌లు వాపోతున్నరు. ప్రస్తుతం నగరపాలకం యాభై డివిజన్ల పరిధిలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. అంతర్గత రహదారులు, సైడు కాలువలు, కల్వర్టుల నిర్మాణం మందగించింది. నగరంలోని ఎన్నెస్పీ ప్రాంతంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఏసీ వెజ్ అండ్ నాన్‌వెజ్' మార్కెట్ కూడా మధ్యలోనే ఆగిపోయింది. సదరు గుత్తేదారుడికి రూ. 50 లక్షలు బిల్లులు పెండింగ్‌లో ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం. పూర్తిచేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా కమిషనర్ సందీప్‌కుమార్‌ఝా అడ్డుపడుతున్న కారణంగానే అభివృద్ధి పనులను నిలిపివేస్తున్నామని పలువురు కాంట్రాక్టర్‌లు బాహాటంగానే వ్యాక్యానిస్తున్నరు.

కార్యాలయం చుట్టూ ప్రజల ప్రదక్షిణలు...

నగరపాలకసంస్థ పరిధిలో భవననిర్మాణ అనుమతులు, జనన, మరణ ధ్రువపత్రాలు, పేరు మార్పిడి, ఇంటి పన్ను విధింపు, పూర్తైన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింపు ప్రక్రియ అంతా ఎక్కడికక్కడే నిలిచిపోయింది. ఇంటి నిర్మాణాల నిమిత్తం రుణాలు తీసుకోవాలంటే నగరపాలకం ఇచ్చే ప్రొసీడింగ్స్‌నే బ్యాంకులు ప్రామాణికంగా తీసుకుంటాయి. జనవరి నెల పూర్తయితే, ఫిబ్రవరి నుంచి ఏ బ్యాంకూ రుణాలివ్వదు. ఆర్థిక సంవత్సరం పేరుతో లెక్కలు సరిచూసుకుంటాయి. దీంతో టౌన్‌ప్లానింగ్ విభాగానికి దరఖాస్తులు చేసుకున్న యజమానులు భవన నిర్మాణ అనుమతి పత్రాలకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నరు. ఆలస్యం అయితే రుణాలు ఇచ్చేందుకు బ్యాంకు అధికారులు ఎక్కడ మెలిక పెడతరోనని బెంగపడుతున్నరు. విదేశాలకు వెళ్లే విద్యార్థులు, కుటుంబ పెద్దలు చనిపోయి తమకు పలువిధాలుగా చెందాల్సిన ప్రయోజనాలను ఆశిస్తున్న వారసులు జనన, మరణ దృవపత్రాల జారీకోసం కేఎంసీ కార్యాలయం చుట్టూ ప్రతిరోజూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నరు. అన్ని విభాగాల్లో వందలాది మంది దరఖాస్తుదారులు సంబందిత అధికారులను అడగటం, పని కాలేదని జవాబు వచ్చిన వెంటనే వెనుదిరగటం నగరపాలకంలో నిత్యకృత్యంగా మారింది.

దిద్దుబాటుతోనే సరా..!

కేఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సందీప్‌కుమార్‌ఝా ఐఏఎస్ అధికారి. చిన్నదైన కార్పొరేషన్‌పై పట్టు సాధించటానికి, సిబ్బంది నడవడికను తీర్చిదిద్దేందుకు ఆయనకు వారంరోజులు చాలు. వచ్చిన తొలిరోజుల్లోనే ఈ పనిచేశారు. ఎవరెవరు ఎలాంటి విధులు నిర్వర్తించాలో, ప్రజా సమస్యలను, వివిధ రకాల దరఖాస్తులను ఎన్ని రోజుల్లో పరిష్కరించాలో అన్నివిభాగాల అధికారులకు, ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. అంతా ఒక క్రమపద్ధతిలో ఉండాలని సూచించారు. ఈ విషయాల్లో ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదు. కానీ దిద్దుబాటు పేరుతో ఆయన కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాట్లాడితే సీనియర్ అధికారులను సైతం పరుష పదజాలంతో దూషించటం, అంతు చూస్తానని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవసరం లేకపోయినా పలు సందర్భాల్లో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల పేర్లను ప్రస్తావిస్తూ వివాదాస్పద వ్యాక్యలు చేస్తున్నారని సమాచారం. పాలనను గాడిలో పెట్టడం, తనను తాను గొప్పగా చిత్రీకరించుకునేందుకు ఇతరులను కించపరిచేలా మాట్లాడటం ఎంతవరకు సమంజసమనే వాదన వినిపిస్తున్నది. కార్యాలయంలోని ఉద్యోగులను అపనమ్మకంతో చూడకుండా పెండింగ్ పనులను పూర్తిచేయటంపై దృష్టిసారించాలని నగర ప్రజలు వేడుకుంటున్నారు. సిటిజన్ చార్టర్ ప్రకారం సేవలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నరు.

ఇది రైతు నామ సంవత్సరం..

24గంటల విద్యుత్ సరఫరాతో వెల్లువెత్తుతున్న ప్రశంసల జల్లులు

టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నల్లమల వెంకటేశ్వరరావు

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 3 : రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరాను అందించారని, 2018 సంవత్సరం రైతు నామ సంవత్సరంగా చరిత్రలో లిఖించబడుతుందని టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావు, బీరెడ్డి నాగచంద్రారెడ్డిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణను చూసి నేర్చుకోవాలని రాజస్థాన్‌కు చెందిన ఓ ప్రముఖ పత్రిక ఎడిటోరియల్‌లో ప్రచురించిందని, ఇతర రాష్ట్రాలు తెలంగాణ ప్రాంతం అభివృద్ధిని చూసి ప్రశంసలు కురిపిస్తున్నాయన్నారు. తెలంగాణలో ప్రతిపక్షాలు ఉనికిని కోల్పోతాయనే భయపడి తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని, ఇలాంటి పార్టీలను తెలంగాణ ప్రజలు బుద్ధిచెప్పే రోజులు ముందున్నాయని ఆరోపించారు. 24గంటల విద్యుత్ సరఫరా చేస్తే సీఎం కేసీఆర్‌కు శాసనసభలో క్షీరాభిషేకం చేస్తానని రేవంత్‌రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, అదే వ్యవసాయ రంగాన్ని సీఎం కేసీఆర్ రైతుల ఆత్మగౌరవంతో వ్యవసాయం చేసుకోవాలని ఉచిత 24 గంటల విద్యుత్ సరఫరా, ఎరానికి రూ. 8వేల పెట్టుబడి నిధులు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా అన్నిచర్యలు తీసుకున్నారన్నారు. జిల్లాలో సీతారామ ప్రాజెక్టును నిర్మించుకుని 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు యుద్ధప్రాతిపదికన పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టును సంవత్సరంలో పూర్తి చేసి రైతులకు అంకితం చేసే రోజు ముందున్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, మందడపు సుధాకర్, మామిళ్లపల్లి రాంబాబు, గాదె అనిల్, మందడపు తిరుమలరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి



తొడేటి భాగ్యారావు



శివరాత్రి గోపయ్య



సన్యాసిపేట కనకరావు

- ఐదుగురికి తీవ్రగాయాలు
- ఆగివున్న డీసీఎం వ్యాన్‌లను ఢీకొట్టిన టిప్పర్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన
- మృతులు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు..

అశ్వాపురంరూరల్, జనవరి 3 : మండలంలోని మొండికుంట, బీజీకొత్తూరు గ్రామాల మధ్య ఉన్న కట్టవాగు వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఐదుగురు తీవ్రగాయాలైన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... మణుగూరు పట్టణానికి చెందిన టిప్పర్‌లారీ మణుగూరు నుంచి పాల్వంచ వైపు తెల్లవారుజామున బొగ్గులోడుతో వెళ్తుండగా మండలంలోని మొండికుంట, బీజీ కొత్తూరు గ్రామాల నడుమ కట్టవాగు వద్ద రోడ్డుపక్కన ఆగి ఉన్న రెండు డీసీఎంవ్యాన్‌లను వేగంగా ఢీకొట్టింది. ఈ వ్యాన్‌ల నుండి బీఎస్‌ఎస్‌ఎల్ కేబుల్స్ అన్‌లోడ్ చేస్తున్న 8మంది కూలీల్లో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు మండలం, దొరై చెరువు గ్రామానికి చెందిన శివరాత్రి గోపయ్య అలియాస్ పోతురాజు(45) పాటుగా గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం,యలమందల గ్రామానికి చెందిన తొడేటి భాగ్యారావు(25) డీసీఎం వ్యాను డైవర్‌లు రెండు డీసీఎం వ్యాన్‌ల మధ్యన ఇరుక్కొని అక్కడికక్కడే మృతిచెందారు. పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం డాంగీనగర్ గ్రామానికి చెందిన సన్యాసిపేట కనకరావు(46)కు తీవ్ర గాయాలవడంతో 108లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మృతిచెందాడు. మిగతా కూలీలు శివరాత్రి శీను, వల్లపు భద్రయ్య, బెజవాడ మంగరాజు, తురక వెంకన్న, శివరాత్రి రామభద్రయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీడ్రైవర్ అజాగ్రత్త వల్లనే ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. సమాచారం అందిన వెంటనే అశ్వాపురం సీఐ అల్లం నరేందర్, ఎస్సైలు ఎల్. రవీందర్, రాంజీనాయక్ సంఘటనా స్థలానికి చేరుకొని, వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుట్కాలు పట్టుకున్న పోలీసులు

కారేపల్లిరూరల్, జనవరి 3 : నిషేధిత గుట్కాలు ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని కారేపల్లి పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకుని భారీగా గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పట్టుకున్న గుట్కాల వివరాలను సింగరేణి సీఐ సాంబరాజు, కారేపల్లి ఎస్ఐ కిరణ్‌కుమార్ కారేపల్లి పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వెల్లడించారు. గిద్దెవారిగూడెం స్టేజీ వద్ద ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా భాగ్యనగర్ తండాకు చెందిన గుగులోత్ హాతీరామ్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై సంచులతో ఖమ్మం నుంచి భాగ్యనగర్‌తండా వైపుకు వెళ్తున్నాడు. వాహనతనిఖీలు చేస్తున్న పోలీసులు హాతిరామ్ వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించగా ఆపకుండా వెళ్ళడంతో పోలీసులు వెంటబడి ద్విచక్రవాహనాన్ని పట్టుకున్నారు. మోటార్‌సైకిల్‌పై ఉన్న సంచులను తనిఖీ చేయగా అందులో ఖలేజా, అంబర్ గుట్కా ప్యాకెట్లు లభించాయి. రూ.40 వేల విలువచేసే గుట్కాప్యాకెట్లను, వాహనాన్ని సీజ్‌చేసి హాతీకారామ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుట్కా ప్యాకెట్లను పట్టుకున్న ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను, పోలీస్ సిబ్బంది మంగీలాల్, హరి, టీవీ నాగేశ్వరావు, రాజేష్, పాపారావును సింగరేణి సీఐ సాంబరాజు అభినందించారు.

ఖమ్మంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభం

రఘునాథపాలెం, జనవరి3 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభయ్యాయి. 50డివిజన్ల పరిధిలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. తొలిరోజు 2, 4, 5డివిజన్లలో జరిగిన ఈ ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే అజయ్‌కుమార్, ఆయన సతీమణి వసంతలక్ష్మిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ముగ్గుల పోటీలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ సంప్రదాయాల్లో భాగంగా సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతిని ప్రతిబింభిస్తాయన్నారు. ముగ్గుల పోటీల సందర్భంగా ప్రతి డివిజన్‌లో మొదటి మూడు బహుమతులతో పాటు 150మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విజేతలకు ఈ నెల 12న మెగా ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతిగా ద్విచక్ర వాహనం(స్కూటీ), రెండవ బహుమతి బంగారం, మూడవ బహుమతి వెండి బహుమతిని అందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, పగడాల నాగరాజు, నాగండ్ల కోటి, ఎస్ వెంకన్న, కొత్తపల్లి నీరజ, టీఆర్‌ఎస్ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ, కీసర పద్మజారెడ్డి, జ్యోతిర్మయి, కొడెం తార, నాయకులు సుదర్శన్‌రావు, దయాకర్, భిక్షం, యెచ్చు ప్రసాద్, నర్రా యల్లయ్య, కొమరయ్య, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే అజయ్ దంపతులు

గురుకుల విద్యార్థులచే భారత్ దర్శన్..



అరకులో ఖమ్మం గురుకుల విద్యార్థుల బృందం

ఖమ్మం సిటీ, జనవరి3 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2016-17 విద్యా సంవత్సరానికి గాను విశేష ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు భారత్ దర్శన్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ఖమ్మం, వరంగల్ రీజియన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన 38 మంది విద్యార్థులు, 7 గురు ఉపాధ్యాయులు, ఐఆర్‌సీటీసీ హైదరాబాద్ వారి భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, అరుకు సందర్శనకు వెళ్లారు. ఈ నెల 1వ తేదీన ఖమ్మం నుంచి బయలుదేరిన సదరు విద్యార్థులు, ఉపాధ్యాయులు 2, 3 తేదీల్లో అరకు, విశాఖను సందర్శించి నాల్గవ తేదిన తిరిగి ఖమ్మం చేరుకోనున్నారు. ఈ సందర్భంగా అనేక ప్రదేశాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. సుందర ప్రదేశాలను వీక్షించే అవకాశాలను కల్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు చెప్పారు. ఖమ్మం నుంచి బయలుదేరిన విద్యార్థులకు ఖమ్మం ఆర్‌సీఓ ఆర్ పుల్లయ్య, ఏఆర్‌సీవో వీ వెంకటేశ్వర్లు, డీసీఓ శారద, సీఆర్‌ఓ దార చిరంజీవి తదితరులు వీడ్కోలు పలికారు. నేడు విద్యార్థుల బృందానికి స్వగతం పలుకనున్నారు.

బాస్కెట్‌బాల్ క్రీడలో ఖమ్మం ఆణిముత్యం 'భరత్'



క్రీడాకారుడు భరత్, సినీ హీరో అరవింద్ కృష్ణ

ఖమ్మం స్పోర్ట్స్ జనవరి3 : క్రీడాకారునిగా తనదైన శైలిలో జిల్లాజట్టు కోసం అహర్నిశలు శ్రమించాడు. ఇప్పుడు క్రీడాకారుడుగా, క్రీడా నిర్వహకునిగా ద్విపాత్రాభినయం చేస్తూ జిల్లాలో బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు సీనియర్ క్రీడాకారుడు భరత్. ఖమ్మంలో జరుగుతున్న సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా వ్యవహరిస్తున్న తండ్రి రమణయాదవ్ బాధ్యతలు కూడా తన భుజాలపై వేసుకుని ఇతర క్రీడాసంఘాలకు దిక్సూచిగా నిలుస్తున్నాడు. జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. పదులసంఖ్యలో రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఖమ్మం విజయాలల్లో కీలక భూమిక పోషించాడు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పట్టా పొంది, బాస్కెట్‌బాల్ కోచ్‌గా డిప్లొమా శిక్షణ పొంది జూనియర్ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నాడు.

సినీతారలు, క్రీడా తారల సందడి..

ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో జరుగుతున్న సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడా తారలు మాత్రమే కాకుండా, సినీతారలు కుడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ప్రముఖ తెలుగు సినీకథానాయకుడు, 'ఇట్స్ మై లవ్ స్టోరీ' ఫేమ్ అరవింద్ కృష్ణ ఈ టోర్నీలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. పలు తెలుగు సినిమాల్లో హీరోగా నటించిన అరవింద్ బాస్కెట్‌బాల్ క్రీడ అంటే మక్కువతో పోటీల్లో పాల్గొనేందుకు వచ్చారు. హైద్రాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న అరవింద్ అంతర్జాతీయ క్రీడాకారునిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంకా కొంతమంది అంతర్జాతీయ క్రీడాకారులు కూడా ఈ టోర్నీలో తమదైన క్రీడా విన్యాసాలతో జిల్లా క్రీడాభిమానులను ఆకట్టుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్ర జట్టును బలంగా తీర్చిదిద్దుతాం..

రాష్ట్ర కార్యదర్శి నార్మన్ ఐజాక్
సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



తెలంగాణ రాష్ట్ర బాస్కెట్‌బాల్ జట్టును బలమైన జట్టుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నార్మన్ ఐజాక్, సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో జరుగుతున్న సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల పర్యవేక్షణ నిమిత్తం ఖమ్మం వచ్చిన వారు 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్ర జట్టును బలంగా తయారు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, క్రీడాకారుల ప్రతిభను మెరుగు పర్చుకునేందుకు ఇటువంటి టోర్నీలు ఉపకరిస్తాయని చెప్పారు. ఖమ్మంలో టోర్నీ నిర్వహణ బేషుగ్గా ఉన్నదని, భవిష్యత్తులో మరిన్ని టోర్నీలు నిర్వహించే అవకాశం ఖమ్మం జిల్లా అసోసియేషన్‌కు కల్పిస్తామని అన్నారు.

త్రివేణిలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు


సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్ : నగరంలోని త్రివేణి పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..భారతదేశంలోని సంఘ సంస్కర్తలలో ఆమె ఒకరని, దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయురాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, సీఆర్‌ఓ మురళీకృష్ణ, ముస్తఫా, శ్రీదేవి పాల్గొన్నారు.

హోరాహోరీగా కొనసాగుతున్న

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు


పోటీలలో తలపడుతున్న క్రీడాకారులు


సెమీఫైనల్‌లో ప్రవేశించిన ఖమ్మం మహిళల జట్టు

ఖమ్మం స్పోర్ట్స్ జనవరి3 : ఖమ్మంలో జరుగుతోన్న సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలు లీగ్ దశను ముగించుకుని నాకౌట్‌కు చేరుకున్నాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమణయాదవ్ పర్యవేక్షణలో జరుగుతున్న పోటీల్లో తెలంగాణ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు హోరాహోరీగా తలపడుతున్నారు. లీగ్ మ్యాచ్‌ల్లో నైపుణ్యం కనబరచిన జట్లు నాకౌట్ దశలో ప్రవేశించాయి. ఖమ్మం మహిళల జట్టు ఇప్పటికే సెమీఫైనల్స్‌లో ప్రవేశించారు. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో కరీంనగర్ జట్టుపై 43-42 ఆధిక్యంతో గెలుపొందిన ఖమ్మం మహిళల జట్టు సెమీఫైనల్‌లో ప్రవేశించారు. టోర్నీ రెండవ రోజైన బుధవారం జరిగన మ్యాచ్‌ల్లో పురుషుల విభాగంలో రంగారెడ్డి జట్టు నల్గొండపై 85-48 ఆధిక్యంతో, వరంగల్ జట్టు నిజామాబాద్‌పై 71-46 ఆధిక్యంతో, హైద్రాబాద్ జట్టు నల్గొండపై 45-32 ఆధిక్యంతో, కరీంనగర్ జట్టు మెదక్‌పై 71-26 ఆధిక్యంతో, నిజామాబాద్ జట్టు నల్గొండపై 44-37 ఆధిక్యంతో, రంగారెడ్డి జట్టు వరంగల్‌పై 92-74 ఆధిక్యంతో, హైద్రాబాద్ జట్టు ఖమ్మంపై 75-26 ఆధిక్యంతో, రంగారెడ్డి జట్టు నిజామాబాద్‌పై 81-30 ఆధిక్యంతో గెలుపొందారు. మహిళల విభాగంలో రంగారెడ్డి జట్టు నిజామాబాద్‌పై 33-06 ఆధిక్యంతో, మెదక్ జట్టు కరీంనగర్‌పై 35-21 ఆధిక్యంతో, కరీంనగర్ జట్టు వరంగల్‌పై 37-18 ఆధిక్యంతో, ఖమ్మం జట్టు మహబూబ్‌నగర్‌పై 53-22 ఆధిక్యంతో గెలుపొందారు. ఈ టోర్నీలో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నారు.


కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు నూతన శుభాకాంక్షలు తెలుపుతున్న వల్లోజు శ్రీనివాసరావు

సావిత్రీబాయి పూలే సేవలు శ్లాఘనీయం..



మాట్లాడుతున్న కూరాకుల నాగభూషణం



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో



నివాళులర్పిస్తున్న డాక్టర్ కేవీ కృష్ణారావు, తదితరులు

మయూరిసెంటర్, జనవరి3 : సావిత్రీబాయి పూలే ఆనాడు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయని టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు, కార్పొరేటర్ కమర్తపు మురళి, కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత, డాక్టర్స్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కేవీకే, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టీఆర్ఎస్ నాయకుడు కూరాకుల నాగభూషణం, హర్షిణి డెవలపర్స్ అధినేత అల్లిక వెంకటేశ్వరరావు, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల రవికుమార్‌లు అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదుట గల పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రజా, కుల సంఘాల నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు మహిళలకు విద్య అవరమని, విద్యతోనే సమసమాజ స్థాపన జరుగుతుందని భావించి మహిళలకు విద్యాబుద్ధులు నేర్పిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని వారన్నారు. భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని వారన్నారు. విద్యను ప్రజలకు అందించేందుకు ఆనాడు రాత్రి పూట పాఠాలు నేర్పిన తొలి మహిళా గురువు కూడా సావిత్రీబాయి పూలేనని వారు పేర్కొన్నారు. వివిధ ప్రజా సంఘాలు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిండిప్రోలు రామ్మూర్తి, టీ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం బాధ్యులు పెరుగు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి, జేఏసీ కన్వీనర్ రామారావు, ముదిరాజ్ సంఘం బాధ్యుడు మామిడి వెంకటేశ్వర్లు, రచ్చా రామారావు, రమణకుమార్, వేణు, లక్ష్మి, షకీనా, షర్మిలాసంపత్, అన్నం శివకుమారి, పోతురాజు రమాదేవి, మేకల సుగుణారావు, లక్ష్మి, చంద్రం, వినయ్‌కుమార్, భద్రూనాయక్ పాల్గొన్నారు.

సామాజిక పరివర్తన కోసం పరితపించిన మహనీయురాలు..

సామాజిక పరివర్తన కోసం ఆనాడు ఎంతగానో పరితపించారని, సావిత్రీబాయి పూలే సేవలను తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షకీనా, దరిపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదుట గల పూలే దంపతుల విగ్రహాలకు క్షీరాభిషేకం, అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వెంకటేశ్వర్లు, సోమరాజు, యాకయ్య, ఉపేందర్, రమ, రచ్చా రామారావు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీ బీసీ సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ బీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు రెడ్డిబోయిన వరలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే 187జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

బుధవారం నగరంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకన్నయాదవ్, నెహ్రూ గౌడ్, అల్లిక వెంకటేశ్వరరావు, మీగడ రామారావు, విజయ్ కుమార్, పండరీనాథ్, నాగేశ్వరరావు, ఊర్మిళ, యాక లక్ష్మి, కళావతి, జయ్యమ్మ, ధనలక్ష్మి, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో..

సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షుడు ములక సురేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ దశరథ్‌రామ్, డాక్టర్ బాబుజాన్, సత్యనారాయణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

టీవీవీ ఆధ్వర్యంలో..

సావిత్రీ బాయి పూలే 187 జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదుట గల పూలే దంపతుల విగ్రహాలకు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు, డాక్టర్ జేఏసీ కన్వీనర్ కేవీ కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, అజీజ్‌పాషా, రామ్మూర్తి, శ్రీనివాస్, బాలగంగాధర్, రాజేందర్, ప్రసాద్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..

సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టె గురుమూర్తి, రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ కరీమ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, నగేష్, జాన్‌బీ, యాకూబ్, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న సర్పంచ్ ప్రసాద్

రఘునాథపాలెం, జనవరి3 : తల్లీ, బీడ్డల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించి అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ చేపడుతోందని రఘునాథపాలెం సర్పంచ్ రెంటాల ప్రసాద్ సూచించారు. బుధవారం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ 3వ సెంటర్‌లో ఏఎల్ఎంఎస్ కమిటీ సమావేశం జరిగింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా భోజనం, పాలు, గుడ్లు సక్రమంగా అందుతాతున్నాయా..లేదా అనే విషయాన్ని గర్భిణులు, బాలింతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రీ స్కూల్ పిల్లలకు అభివృద్ధి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, షేక్ నజ్మా, పార్వతి, ఉపవాణి, బానోతు కవిత, హెల్పర్ కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి3 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల ఇల్లెందు క్రాస్ రోడ్డులో గల 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో గల జమ్మిబండ ఫీడర్ ప్రాంతాలలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎన్‌పీడీసీఎల్ టౌన్-3 ఏఈ రాజారత్నం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మిబండ ఫీడర్ ఏబీ స్విచ్ మరమ్మతుల కారణంగా ఫీడర్ పరిధిలోని టీటీడీసీ, సీక్వెల్, శ్రీఆంజనేయరెస్టారెంట్, సెంచరీ స్కూల్, జమ్మిబండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. అసౌకర్యాన్ని వినియోగదారులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

మాదిగలను మోసంచేస్తున్న బీజేపీ..



ఒక్కరోజు నిరసన దీక్షలో కూర్చున్న టీ ఎమ్మార్పీఎస్ నాయకులు

మయూరిసెంటర్, జనవరి3 : బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంటే 100రోజుల్లో వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింప చేస్తామని చెప్పి నేటి వరకు మాదిగలను మోసగిస్తూ వస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ల మధు మాదిగ అన్నారు. బుధవారం నగరంలోని ధర్నా చౌక్‌లో కేంద్రం తీరుకు నిరసనగా ఒక్కరోజు రిలేదీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ బిల్లు అంశాన్ని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణంచేసి కేంద్రానికి పంపినా కూడా కేంద్రం ఇప్పటివరకు నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్, బూరుగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చర్మకారులకు, డప్పుకళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురవయ్య, కనకరత్నం, ప్రవీణ్, రాజారత్నం, పేర్ల శ్యాం, వెంకన్న, నర్సింహ్మారావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ రుణం అందజేత..

రఘునాథపాలెం, జనవరి3 : ట్రైకార్ పథకం కింద 2014-15సంవత్సరానికి మంజూరైన రుణాన్ని బుధవారం మండలాధికారులు లబ్ధిదారునికి అందజేశారు.

మండల పరిధి శివాయిగూడెం గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తి ట్రైకార్ పథకానికి దరఖాస్తు చేసుకోగా రూ.2లక్షల విలువైన ఆటో మంజూరైనట్లు ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. మంజూరైన ఆటోను బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీ తిరుమలాచారి, జడ్పీటీసీ అజ్మీరా వీరూనాయక్, సూపరింటెండెంట్ జానీమియా తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఎంపిక..



లాటరీ పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న మేయర్, కార్పొరేషన్ అధికారులు

రఘునాథపాలెం, జనవరి3 : ఎలాంటి అవతవకలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ గుగులోతు పాపాలాల్ పేర్కొన్నారు. 2017-18సంవత్సరానికి గానూ ఎస్సీ కార్పొరేషన్ పథకం కింద మంజూరైన రుణాలను లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు బుధవారం ఖమ్మం కార్పొరేషన్ అధికారులు విలీన పంచాయతీల పరిధి ఒకటి నుంచి తొమ్మిది డివిజన్లలో డివిజన్ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..ఖమ్మం కార్పొరేషన్‌ను యూనిట్‌గా చేసుకొని ఆయా డివిజన్ నుంచి అందిన దరఖాస్తులను బట్టి యూనిట్లను కేటాయించడం జరిగిందన్నారు. కాగా కేటాయించిన యూనిట్ల ప్రకారం లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేసేందుకు గానూ దరఖాస్తుదారుల సమక్షంలోనే లాటరీ పద్ధతి ప్రకారం లబ్ధిదారులను గుర్తిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అన్ని డివిజన్లలో లాటరీ పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. తొలిరోజు 9డివిజన్లలో 48మంది అర్హులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాగా ఈ గ్రామ సభలలో అసిస్టెంట్ జిల్లా కలెక్టర్ హనుమంత్ కొడింబా పాల్గొని లబ్ధిదారుల ఎంపిక విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ సందీప్ కుమార్ ఝా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శర్మ, ఎల్‌డీఎం ఎస్ఎస్ జైనా, అసిస్టెంట్ కమిషనర్ రామేశ్వర్, కార్పొరేటర్లు రామ్మూర్తి నాయక్, కొంఇకంచి సరళ, ఎస్ వెంకన్న, నాగండ్ల కోటి, ఆత్కూరి హనుమాన్, నాగేశ్వరరావు, కూరాకుల వలరాజు, షేక్ జాన్‌బీ, టీఆర్ఎస్ నాయకులు కొంఇకంచి వరప్రసాద్, సంపెట ఉపేందర్, తుళ్లూరి ప్రసాద్, కాత్రాల శ్రీరాములు, మందనపు నరేష్, పురం వెంకన్న, గాదె ఉపేందర్, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాష్ట్ర దళితులపై దాడి అమానుషం..

మయూరిసెంటర్, జనవరి3 : మహారాష్ట్రలోని దళితులపై దాడులు జరపడం అమానుషమని, ఈ సంఘటనలో బాధ్యులైన మత చాందసవాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మతోన్మాద దాడి సంఘటనలో విద్యార్థి రాహుల్ పతంగాలే మృతి చెందాడని, ఆయన మృతి పట్ల తమ సంఘం ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించినట్లు తెలిపారు. భీమకోరెగావ్ స్మారక కార్యక్రమానికి వెళ్లి వస్తున్న మహిళపై ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడు ముడుసు జాకోబ్ ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు దాసరి సంగయ్య, జిల్లా నాయకులు పోతురాజు బాల, పల్లాదాస్, కొండా మనోహర్, తొగరు భాస్కర్, రమేష్, రవి, అంజి, సుధాకర్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.


మన వనరులు మనమే కాపాడుకుందాం...

- రైతన్నల్లో చైతన్యం... ప్రభుత్వానికి సహకారం
- నిరంతర విద్యుత్‌కు బాసటగా రైతాంగం
- రూ.8 కోట్లతో కెపాసిటర్ బ్యాంక్స్ ఏర్పాటుచేసిన ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో 165సబ్‌స్టేషన్లకు పూర్తిస్థాయి మరమ్మతులు

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ : మన వనరులను మనమే కాపాడుకుందామంటూ రైతాంగం చైతన్యంతో ముందడుగు వేస్తోంది. మూడేళ్ల కిందట చుక్కనీరు లేక వెలవెలబోయిన రైతుల మొఖాలు టీఆర్ఎస్ ప్రభుత్వంలో కళకళలాడుతున్నాయి. బీడు వారిన భూముల్లో సిరులు పండిస్తున్న రైతులు ప్రభుత్వ సూచనల మేరకు ఉచిత విద్యుత్‌ను ఆదా చేసుకుంటూ జలవనరులను కాపాడుకునే క్రమంలో మొబైల్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకుంటూ మేము సైతం సాంకేతికతలో తీసిపోలేదని రుజువు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంకోసం కొత్త సంవత్సరం నుంచి 24గంటల నాణ్యమైన, నమ్మకమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తోంది. అయితే అధికారులు, సిబ్బంది సూచనల మేరకు గత నెలరోజుల నుంచే రైతులు మొబైల్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకుంటూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు చేసినా క్షేత్రస్థాయిలో అమలుసరిగా లేకపోతే నిష్ప్రయోజనమే. విద్యుత్ లోటు తెలిసిన తెలంగాణ రైతులు ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు బాసటగా నిలుస్తూ మద్ధతు తెలుపుతున్నారనడానికి ఈ మొబైల్ స్టార్టర్ల ఏర్పాటే నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

ఎంత వ్యయమైనా వెనుకాడని ప్రభుత్వం...

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 1,35,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. రోజుకు సగటున 400నుంచి 500మెగావాట్ల విద్యుత్ వినియోగం జిల్లాలో జరుగుతుంది. 165 సబ్‌స్టేషన్ల ద్వారా ఈ విద్యుత్‌సరఫరా అవుతుంది. ప్రస్తుతం గృహ, వాణిజ్య, పరిశ్రమల, వీధిదీపాలు, నీటిసరఫరా, ప్రభుత్వ కార్యాలయాలకు పంపిణీ అయ్యే విద్యుత్‌కు అదనంగా 24గంటల నిరంతర ఉచిత విద్యుత్‌ను వ్యవసాయానికి అందజేయడం ప్రభుత్వానికి తలకుమించిన భారమే. అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా సీఎం కేసీఆర్ అనుకున్నదే తడవుగా మేనిఫెస్టోలో పెట్టకున్నప్పటికీ నిరంతర విద్యుత్ పంపిణీతో రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నారు. కేవలం సత్తుపల్లి డివిజన్ పరిధిలోనే సుమారు 18,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 47సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతోంది. ఈ నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం జిల్లావ్యాప్తంగా అన్ని విద్యుత్ ఉపకేంద్రాల్లో సుమారు రూ.8కోట్ల వ్యయంతో కెపాసిటర్ బ్యాంక్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో 86కెపాసిటర్ బ్యాంక్స్ పనులు పూర్తికావచ్చాయి.



మొబైల్ స్టార్టర్‌ను ఏర్పాటు చేసుకున్న రైతులు

అందుబాటు ధరలో మొబైల్ స్టార్టర్లు...

రైతులకు అందుబాటు ధరలోనే మొబైల్ స్టార్టర్లను పలువురు డీలర్లు అందజేస్తున్నారు. ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తున్న ఈ మొబైల్ స్టార్టర్ ఉపకరణాలు విరివిగా వాడకం పెరిగితే ధర మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారవర్గాల సమాచారం. సాధారణంగా ఒక్కో వ్యవసాయ మోటారుకు ఒక్కో మొబైల్ స్టార్టర్‌ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఎక్కువ వ్యవసాయ మోటార్లు ఉన్న రైతు మల్టీ మొబైల్ స్టార్టర్ ద్వారా మోటార్లను ఆన్, ఆఫ్ చేసుకుంటూ వాటి సమాచారం తెలుసుకునే సౌలభ్యం కూడా ఈ ఉపకరణాల ద్వారా ఉంది. ఒక్క మోటార్‌ను ఆపరేట్ చేసే మొబైల్ స్టార్టర్ ధర సుమారు రూ.6 వేలు ఉండగా, మూడు నుంచి నాలుగు మోటార్లను ఆపరేట్ చేసే మొబైల్ స్టార్టర్ రూ.8 వేలకే లభిస్తుంది. స్వతహాగా రైతులే తొలగిస్తూ మొబైల్‌స్టార్టర్ల దిశగా ఆలోచించడం శుభపరిణామం.

ప్రభుత్వ ఆలోచన రైతు మేలుకే...

ఎల్లిన రాఘవరావు, రైతు, నాచారం



రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ 24గంటల నిరంతర విద్యుత్‌సరఫరా చేయడం హర్షణీయం. ఇదేక్రమంలో రైతులు కూడా ఇస్తున్న విద్యుత్‌ను సక్రమంగా వాడుకుంటూ జలవనరులను కూడా సంరక్షించుకోవాలి. రైతుమేలు కోరిన ప్రభుత్వ ఆలోచనకు ప్రతి రైతు బాసటగా నిలవాలి.

నిరంతర విద్యుత్ సాహసోపేత నిర్ణయం...

జీవన్‌కుమార్, ఏడీఈ, సత్తుపల్లి



ఏ ప్రభుత్వం తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం కేసీఆర్ ఛాలెంజ్‌గా తీసుకుని చేసి చూపారు. నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా ఏ రాష్ట్రంలోను అమలులో లేదు. విద్యుత్ కొరత నుంచి ఉత్పత్తిస్థాయి దాటి ఇతర రాష్ట్రాలకు పంపిణీ చేసే స్థాయికి చేరుకుంటుందంటే సీఎం అకుంఠిత దీక్షే కారణం. అధికారులు, సిబ్బంది కూడా అదేస్థాయిలో పనిచేస్తు నాణ్యమైన నిరంతర విద్యుత్‌కు కృషిచేస్తున్నారు.

ముత్తారంలో 'డబుల్ బెడ్‌రూం' సిద్ధం

20 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ షురూ..

ముదిగొండ, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేసే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ముత్తారం గ్రామంలో సిద్ధంగా ఉన్నాయి. ఇళ్లులేని నిరుపేదల ఆత్మగౌరవం కాపాడటం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు అందించటానికి అంతా సిద్ధమయ్యింది. స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో 20 డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించారు. సువిశాలమైన రహదారులు, మురుగుకాల్వ సౌకర్యంతో పాటు కాలనీలోకి వెళ్లటానికి మంచి రహదారి సౌకర్యం కల్పించారు. ఇప్పటికే కరెంటు, నీటి నల్లా సౌకర్యం ఏర్పాటుచేసారు. అన్ని ఇళ్లకు టాయిలెట్, వంట గది, రెండుపడక గదులు అధునాతనంగా తీర్చిదిద్దారు. ఇళ్ల ముందు సువిశాలమైన రహదారిని ఏర్పాటుచేసారు. అన్ని ఇళ్లు ఒకే దగ్గర ఉండేలా నిర్మించారు. ఇక అధికారులు గ్రామంలో నిరుపేదలను ఎంపిక చేయటం, గ్రామ సభ నిర్వహించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయటమే తరువాయి. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఇంత మంచి డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వటం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌ని అందరూ వేనోళ్ల కీర్తిస్తున్నారు. 2-4-2017న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసుకొని పంపిణీకి సిద్ధమయ్యింది.



నిర్మాణం పూర్తయిన ముత్తారం డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీ

మా గ్రామంలో ఇళ్లు నిర్మించడం మా అదృష్టం :

సర్పంచ్ తుపాకుల యెలగొండస్వామి



మా గ్రామానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరుకావటం మా అదృష్టం. ఇళ్లులేని నిరుపేదలకు ఇంత మంచి ఇళ్లు దొరకటం ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన వరంగా భావిస్తున్నాం. అన్ని హంగులతో గ్రామంలో నిర్మించారు. పేదలకు అన్ని సౌకర్యాలతో నిర్మించారు. మరో దశ ఇళ్ల నిర్మాణం చేయటానికి ప్రభుత్వానికి ఇళ్ల స్థలం చూపించాం. మరికొన్ని ఇళ్లు మంజూరు చేయటానికి మంత్రి తుమ్మల అంగీకరించారు.

త్వరితగతిన పూర్తిచేసి పేదలకు అందిస్తున్నారు :

షేక్ యాకూబ్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు



ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి నాణ్యంగా ఉండేలా అన్ని వసతులతో పేదలకు అందించటం కేవలం సీఎం కేసీఆర్ సంకల్ప బలమే. మా గ్రామంలో పేదలకు ఇటువంటి ఇళ్లు సమకూరటం కలలో కూడా ఊహించలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎంతో రుణపడి ఉంటాం.

దళారులను నమ్మి మోసపోవద్దు :

తహసీల్దార్ రమాదేవి



ఇళ్ల మంజూరు కోసం దళారులను నమ్మవద్దు. ప్రభుత్వ అధికారులే ఇంటింటా తిరిగి సర్వేచేసి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. అంతా పారదర్శకంగా జరుగుతుంది. ఇందులో ఎవ్వరి ప్రమేయం ఉండదు. ఎవరన్నా ఇల్లు ఇప్పిస్తామని వచ్చే దళారులను నమ్మి మోసపోవద్దు.

స్పెషల్‌టెస్ట్‌ల నిర్వహణను పరిశీలించిన డీఈఓ



స్పెషల్ టెస్ట్‌లను పరిశీలిస్తున్న డీఈఓ వాసంతి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 3 : పదోవ తరగతి విద్యార్థులను పరిక్షలకు సన్నద్ధం చేసేలా విద్యాశాఖ నిర్వహిస్తున్న స్పెషల్‌టెస్ట్‌లను బుధవారం డీఈఓ వాసంతి, డీసీఈబీ సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఉదయం 8గంటల నుంచి 9.30గంటల వరకు నిర్వహిస్తున్న పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయనే అనే దానిపై ఆకస్మీకంగా తనిఖీలు చేశారు. నగరంతో పాటు ఇతర మండలాల్లోని కామంచికల్లు, పాపటపల్లి, చిమ్మపూడి తదితర పాఠశాలల్లో పరీక్షల సరళీని పరిక్షించారు. విద్యార్థులు రాసిన సమాధాన పత్రాలను పరిశీలించడంతో పాటు, విద్యార్థులను ప్రశ్నలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ టెస్ట్‌లు అన్నిరాయడం వల్ల విద్యార్థులు రెగ్యులర్ పరీక్షలు సులువుగా రాయగలరని, ఖచ్చితంగా ఉత్తీర్ణత సాధించేందుకు దోహదపడుతుందని సూచించారు.

క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా,నమస్తేతెలంగాణ,జనవరి3: వైరాలోని నీటిపారుదల శాఖ విశ్రాంతిగృహం సక్కన నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం వైరా ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు కోటి రూపాయలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మిస్తుంది. ఇప్పటికే 90 శాతం పైన నిర్మాణ పనులను పూర్తిచేశారు. ప్రస్తుతం తుది దశ పనులైన ప్రహరీగోడ నిర్మాణాను వేగవంతంగా చేపడుతున్నారు. ప్రహరీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మదన్‌లాల్ పరిశీలించి సంబంధిత నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రహరీ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం ఫిబ్రవరి నెల మొదటి వారంలో ఉండే అవకాశం ఉందని ఎమ్మెల్యే సూచనప్రాయంగా తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణంపై ఎమ్మెల్యే మదన్‌లాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు షేక్ సోంద్‌సాహెబ్, మండేపూడి సత్యనారాయణ, షేక్ పాషా, మాదినేని సునీత, పర్సా వెంకట్‌గౌడ్, బత్తుల లింగారావు, ముదిగొండ పుల్లయ్య, పమ్మి తిరుమలరావు, షేక్ కౌసర్, వల్లెపు రాము, దొడ్డా జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 3: సమాజంలో సామాజిక, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సునీతా రవికుమార్ పిలుపునిచ్చారు. వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామక్రిష్ణ, క్రిష్ణారావు, గుంటుపల్లి క్రిష్ణ, రమేష్, నాగలక్ష్మి, సునీత, బిస్సీ, రేఖారాణి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో జైభీమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వైరా ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని రవి, కొమ్ము సుధాకర్, పమ్మి ప్రభుదాసు, పమ్మి రాజు, కొమ్ము రాంబాబు, మోదుగు మధు, కరిసె రాజు, గొల్లమండల బాబు, పమ్మి మహేష్, గొల్లమండల విజయ్, పమ్మి ప్రేమ్‌కుమార్, పమ్మి అశోక్, మచ్చా రమేష్, ప్రధానోపాధ్యాయురాలు ఎండి.సత్తార్‌బేగం తదితరులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న సంక్రాంతి రవికుమార్

కారేపల్లి రూరల్‌లో...

కారేపల్లి రూరల్, జనవరి 3 : సామాజిక ఉద్యమకారిణి సావిత్రబాయి పూలే జయంతి వేడుకలను టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మేకలతండా బాలికల ఆశ్రమపాఠశాలలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించి మాట్లాడుతూ.. పూలే దేశంలో మొదటి మహిళా టీచర్‌గా పనిచేశారని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు అన్ని రంగాల్లో ముందుకుసాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమపాఠశాల హెడ్మాస్టర్ రమేష్‌బాబు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మంగీలాల్ , జి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.


పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కొణిజర్లలో...

కొణిజర్ల, జనవరి3: చదువుల తల్లి మహాత్మాసావిత్రిబాయిపూలే అని బీఎస్పీ వైరా నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్, జిల్లా నాయకులు చేకూరి చైతన్య అన్నారు. కొణిజర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణోతు రమేష్, వంశీ, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా శ్రీనివాస్ ఎంపిక

కొణిజర్ల, జనవరి3: సావిత్రిబాయిపూలే ప్రజాసంక్షేమ సంఘ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా కొణిజర్లకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు దొండపాటి శ్రీనివాస్ ఎంపికయ్యారు. సావిత్రిబాయి 187వ జయంతిని పురస్కరించుకొని బుధవారం హన్మకొండ అంబేద్కర్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకు గుర్తించి అవార్డు అందజేసినట్లు దొండపాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పలువురు ప్రముఖులు ప్రశంసించారు.


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

క్యాన్సర్ బాధితునికి ఎస్ఐ ఆర్థిక సాయం

ఏన్కూరు, జనవరి 3: మండల పరిధి కోదండరాంపురం గ్రామానికి చెందిన హతీరాం అనే యువకుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2 వేలను ఎస్సై నాగరాజు బుధవారం పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతుండటంతో చేయూతనిచ్చేందుకు పోలీసులు ముందుకొచ్చారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ మహోత్సవం

వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 3: వైరాలోని సాయినగర్‌లో ఉన్న దత్తసాయి కళ్యాణ మండపంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాముల పడిపూజ మహోత్సవాన్ని అయ్యప్ప మాలాధారణ భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దత్తసాయి అయ్యప్ప పీఠం నిర్వాహకులు గోసు వెంకటి, గురుస్వామి ఆధ్వర్యంలో ఈ పడిపూజ మహోత్సవాన్ని జరిపారు. పడిపూజ మహోత్సవంలో భాగంగా ముందుగా వినాయకుడు, లక్ష్మీదేవి, వెంకటేశ్వరస్వామి, సుబ్రమణ్యేశ్వరస్వామి, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు అల్పాహారం అందజేశారు.

చేతిపంపు నిర్మాణానికి శంకుస్థాపన

వైరా రూరల్, జనవరి 3: వైరాలోని ఇందిరమ్మ కాలనీలోచేతిపంపు నిర్మాణానికి బుధవారం సోమవరం(వైరా) సర్పంచ్ బానోత్ వాలి శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ నిధులతో చేతిపంపు నిర్మాణానికి సర్పంచ్ బానోత్ వాలి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్‌లాల్ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, టీఆర్‌ఎస్ నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, మాదినేని సునీత, మాదినేని దుర్గాప్రసాద్, బానోత్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ బానోత్ వాలి

ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలి

కొణిజర్ల, జనవరి3: ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించి విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ అన్నారు. బుధవారం కొణిజర్ల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) క్యాలెండర్, డైరీ, పాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శైలజ, ఎంపీడీవో పొన్నూరి శ్రీనివాస్, ఎస్‌టీయూ నాయకులు, టీఆర్ఎస్ నాయకులు బోడపోతుల బాబు, దొడ్డపనేని రామారావు, పాముల వెంకటేశ్వర్లు, పొట్టపల్లి జిడయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలి

కామేపల్లి రూరల్,జనవరి 3: రైతులు స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పి.సతీష్ కుమార్ అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధి పండితాపురం, లింగాల, ముచ్చర్ల, మద్దులపల్లి గ్రామాల్లోని రైతు సమన్వయ కమిటీలు, రైతులకు ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపుపై ప్రత్యేక అవగాహన కల్పించి మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు స్వచ్ఛందంగా తొలగించేలా రైతు సమన్వయ కమిటీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పి.శ్రీనివాస్‌రాజు, మహేష్, మున్ని, ఉష, ప్రతిభ, రైతు సమన్వయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

కామేపల్లి రూరల్,జనవరి 3: తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రైతులకు కష్టాలు దూరమవుతున్నాయని టీఆర్ఎస్ మండల నాయకులు, రైతు సమన్వయ సమితి సభ్యులు కొనకంచి శంకర్ తెలిపారు. ఊట్కూర్ గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరెంట్ కష్టాలను కేసీఆర్ కనుమరుగు చేసి వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇచ్చి రైతు బాంధవుడిగా చరిత్రలో నిలిపోయాడన్నారు. రైతులు స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని, కొద్ది రోజులలో ఇంటింటికి తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం...

కామేపల్లి,జనవరి 3: పోలియో మహమ్మారిని తరిమికొట్టి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి జి.అలివేలు అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు,రిజిస్టర్లను ,టీకాలను పరిశీలించి వైద్య సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 28,29,30 తేదీలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేందర్‌నాయక్, సీతల్ చంద్రా, జ్యోతిసుగుణశ్రీ, బి.దూప్‌సింగ్, టి.భద్రమ్మ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

వైరా

ntnews.com ntkhammam.com

స్థల దాతలకు ఎమ్మెల్యే అభినందన

కొణిజర్ల, జనవరి3: మండలంలోని సాలెబంజర గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ మహిళా కొణిజర్ల మండల నాయకురాలు చోడే శ్రీలత, రమేష్‌బాబులను ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ అభినందించారు. సాలెబంజరలో వ్యవసాయ గిడ్డంగి భవనానికి 20 కుంటల భూమిని విరాళంగా అందజేసినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న చోడే శ్రీలత, రమేష్‌బాబులు తొలుత ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన ...: ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ గురువారం కొణిజర్ల మండలంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వై.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు బోనకల్లు బ్రాంచ్ కెనాల్‌పై పర్యటిస్తారని, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

పరామర్శించిన ఎమ్మెల్యే మదన్‌లాల్

కొణిజర్ల, జనవరి 3: ఇటీవల ప్రమాదవశాత్తు పాలేరు కాలువలో పడి ప్రమాదపుటంచు నుంచి బయటపడిన ఓ దినపత్రిక విలేకరి కంచేటి రాజశేఖర్ భార్య శ్రవంతిని వైరా ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ బుధవారం పరామర్శించారు. ప్రమాదం బారి నుంచి నాగరాజు అనే యువకుడు కాపాడటం అదృష్టమన్నారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకులు వై.చిరంజీవి, దొడ్డపనేని రామారావు, రాయల పుల్లయ్య, బోడపోతుల బాబు, మండేపూడి సత్యనారాయణ, తహసీల్దార్ శైలజ తదితరులు ఉన్నారు.


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

బయోమెట్రిక్ పద్ధతిలో రేషన్ పంపిణీ

ఏన్కూరు, జనవరి 3: ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సరుకులు పొందుతున్న వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బయోమెట్రిక్ పద్ధతిలో సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ నారపోగు అరుణ అన్నారు. ఏన్కూరులోని రేషన్ షాపులో బయోమెట్రిక్ విధానంతో సరుకుల పంపిణీని ఆమె బుధవారం ప్రారంభించి మాట్లాడుతూ వినియోగదారులకు సరుకులు అందేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ నాగరాజు, నళిని, జయకృష్ణ, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ అరుణ

బాలికలకు సముచిత స్థానం

ఏన్కూరు, జనవరి 3: బాలికల విద్యకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, తెలంగాణ ప్రభుత్వంలో బాలికల పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎంపీపీ బానోత్ మాధవి అన్నారు. స్థానిక కస్తూరిబా పాఠశాలలో ఆర్‌వీఎం ద్వారామంజూరైన ఆర్‌వోఎం ప్లాంట్‌ను ఎంపీపీ చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడుతూ ఆర్‌వీఎం ద్వారా ఆర్‌వో ప్లాంట్ మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారపోగు అరుణ, పాపారాణి, వింధ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలు సకాలంలో చెల్లించాలి

కారేపల్లి, జనవరి 3: ప్రభుత్వ పథకాలలో భాగంగా లబ్ధిదారులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఎంపీపీ బానోత్ పద్మావతి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఈ ఏడాది ట్రైకార్ ద్వారా రుణాలు మంజూరైన లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు ఏ యూనిట్లు మంజూరైతే వాటినే ఏర్పాటు చేసుకోవాలని, లాటరీ ద్వారా రుణాలకు ఎంపికైన లబ్ధిదారులు తమ పరిధిలోని బ్యాంక్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో అంబాల శ్రీనివాసరావు, బి.విక్రమ్‌కుమార్, పాలడుగు హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ బానోత్ పద్మావతి

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Bank Specialist Officers Exam Special

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order. A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191 (c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by (e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:

In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

1) **In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?**
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) **The new Foreign Secretary of India is..?**
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) **Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?**
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) **Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?**
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) **The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?**
a. India b. Australia
c. Norway d. Bhutan

6) **Name the country that has launched the world's largest human genome research project ?**
a. Japan b. China
c. Bhutan d. India

7) **Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?**
a. 30th b. 31st c. 32nd d. 34th

8) **Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?**
a. 59th b. 60th c. 63rd d. 61st

9) **Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?**
a. Israel b. Iran
c. Italy d. India

10) **The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?**
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) **Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?**
a. 70th b. 71st c. 74th d. 78th

12) **Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?**
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) **Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?**
a. Bronze b. Silver
c. Gold d. None



14) **Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?**
a.77th b.78th c.79th d.80th

15) **India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?**
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) **As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?**
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) **In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?**
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) **Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) **The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?**
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) **Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?**
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) **Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?**
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) **Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?**
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



23) **The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?**
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) **According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?**
a. China b. Japan
c. Myanmar d. India

25) **Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?**
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) **The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?**
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) **President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?**
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) **The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?**
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) **In which country, The world's tallest and longest glass floor bridge has been opened?**
a. Japan b. Bangladesh
c. China d. India

30) **India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?**
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS


1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

సత్తుపల్లి

ntnews.com ntkhammam.com

నిరంతర విద్యుత్ ఘనత కేసీఆర్‌దే


రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్న ఏవో



పెనుబల్లి : రాష్ట్రం ఆవిర్భావ అనంతరం అధికారంలోకి వస్తే 24గంటల విద్యుత్ అందించి తీరతామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి, ఎన్ని అటుపోట్లు ఎదురైనా విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌దేనని టీఆర్ఎస్ మండల అధ్యక్షులు చెక్కిలాల లక్ష్మణ్‌రావు అన్నారు. బుధవారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ.. ప్రజలకు ఏమీ కావాలో పూర్తిగా తెలిసిన వ్యక్తి కేసీఆర్ అని, ప్రజల అభీష్టం మేరకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. రాష్ట్రం ఏర్పడితే అంతా అంధకారమే అన్న వాళ్ల నోరు మూసుకునేలా దేశంలోని రాష్ట్రాలన్నీ యావత్ తెలంగాణపై దృష్టి సారిస్తున్నాయన్నారు. విద్యుత్ అందించేందుకు కృషి చేసిన ఉద్యోగులకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. జిల్లా అభివృద్ధిలో మంత్రి తుమ్మల మార్కు స్పష్టంగా కనిపిస్తుందని, జిల్లా అభివృద్ధి ఘనత తుమ్మలదేనని, అతి తక్కువ సమయంలో వెనుకబడిన రాష్ట్రంతో పాటు 15ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఖమ్మం జిల్లాను అభివృద్ధి వైపు పరుగెత్తిస్తున్న ఘనత కేసీఆర్, తుమ్మలదేనన్నారు.

ఆటో స్టార్టర్లు స్వచ్ఛందంగా తొలగించాలి

పెనుబల్లి, జనవరి 3 : ప్రభుత్వం అందిస్తున్న 24గంటల విద్యుత్‌తో రైతులందరూ సంతోషంగా ఉండాలంటే ఆటో స్టార్టర్లను తొలగించాలని వ్యవసాయాధికారిణి ఐ.వాణిశ్రీ సూచించారు. బుధవారం మండలంలోని లింగగూడెంలో రైతు సమన్వయ సమితి సభ్యుల సమక్షంలో రైతులకు ఆటో స్టార్టర్ల తొలగింపుపై అవగాహన కల్పించారు. ఆటో స్టార్టర్ల తొలగింపు వలన భూగర్భజలాలు అడుగంటి పోకుండా ఉంటాయని, అలానే వరిపైరుకు తగిన మోతాదులోనే నీరు పెట్టవచ్చునని అన్నారు. అధిక నీటి వలన భూసారం కోల్పోతారని సూచించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు, విస్తరణాధికారులు దీపక్‌రెడ్డి, హర్షనందిని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో...

తల్లాడ : రైతులు స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లు తొలగించాలని మండల వ్యవసాయాధికారి శీలం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుర్నవల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతు సమైఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నందున ఆటోస్టార్టర్లు తొలగించుకోవాలన్నారు. అనంతరం మండలంలోని బస్వాపురం, తెలగారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గంటల రమాదేవి, వెంకటమైబు, మువ్వా మురళి, ఏఈవోలు నాగేశ్వరరావు, నాగులమీరా, గురుమూర్తి, రైతుసమైఖ్య గ్రామకన్వీనర్ యన్నం వెంకటేశ్వర్‌రెడ్డి, బీబీ, నరసింహారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏవో శీలం చంద్రశేఖర్‌రెడ్డి

రేపు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

తల్లాడ, జనవరి 3 : ఈ నెల 5న మండల కేంద్రమైన తల్లాడలోని వెలుగు కార్యాలయంలో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు సత్తుపలి డిపో మేనేజర్ జవ్వాజి వెంకటేశ్వర్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శారీరక వికలాంగులకు 40శాతం పైబడి, అంధులకు వందశాతం, చెవిటి, మూగవారికి వంద శాతం, మానసిక వికలాంగులకు 70శాతం లోపు వైకల్యం కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలు, రూ.30 చెల్లించాలని తెలిపారు. తల్లాడ మండలంలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాసవీక్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సత్తుపల్లి టౌన్ : వాసవీక్లబ్ –2018 సత్తుపల్లి నూతన కార్యవర్గాన్ని పట్టణ శివార్లలోని శ్రీహరిహరత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సోమిశెట్టి శ్రీధర్(న్యాయవాది), ప్రధాన కార్యదర్శిగా పోకూరి కృష్ణప్రసాద్, కోశాధికారిగా మల్లూరు మోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ జిల్లా గవర్నర్ గంగిశెట్టి జగదీష్, రీజనల్ చైర్మన్ కొత్తూరు కోటేశ్వరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు నడిపల్లి లక్ష్మీనారాయణ, గుండు ఉమామహేశ్వరావు, గుండు శ్రీనివాసరావు, చిట్లూరి గుప్తా, సన్నీ, వరప్రసాద్, దారా యుగందర్ ఉన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

తల్లాడ : మండలంలోని మల్లవరం గ్రామపంచాయతీలో టీఎస్‌పీ నిధుల నుంచి మంజూరైన రూ.1.50లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డుకు సర్పంచ్ మేడి సీతరాములు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీలో రోడ్ల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. పంచాయతీకి విడుదలైన నిధులను అభివృద్ధి పనులకే కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నరసింహారావు, బిక్షీను ఉన్నారు.

రూ.50 వేలు బీమా చెక్కు అందజేత



తల్లాడ, జనవరి 3 : తల్లాడ సొసైటీలో ఇన్సూరెన్స్ కలిగి ఉండి మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.50వేలు బీమా చెక్కును సొసైటీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు బుధవారం అందజేశారు. మండలంలోని బాలపేటకు చెందిన పాలెపు శ్రీను ఇటీవల మృతి చెందాడు. ఆయన భార్య మంగమ్మకు రూ.50 వేలు ఇన్సూరెన్స్ మంజూరు కాగా ఆ చెక్కును చైర్మన్ అందజేశారు. తల్లాడ డీసీసీబీ మేనేజర్ ఉషాకుమారి, సూపర్‌వైజర్ ఉపేంద్ర, డైరెక్టర్లు దుండేటి వీరారెడ్డి, గోవిందు శ్రీనివాసరావు, సీఈవో వజ్రాల వీరారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడెం వీరమోహన్‌రెడ్డి, కొడూరి వీరకృష్ణ, రాయల శ్రీనివాసరావు, బ్యాంకు సిబ్బంది వాసవి, శిరీష పాల్గొన్నారు.

దేవాలయాల దర్శనం శాంతికి చిహ్నం

పెనుబల్లి : దేవాలయాల దర్శనం ద్వారా ఎంతో శాంతి చేకూరతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సద్గురు ఫౌండేషన్ వ్యవస్థాపకులు జీ.వీరభద్రం అన్నారు. మండలంలోని ఉప్పలచెలకలో ఆయన సత్సంగం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని దేవాలయాలు శాంతికి చిహ్నాలని, అలాంటి దేవాలయాలను సందర్శించడం వలన ప్రతి వ్యక్తికి ఎంతో మనశ్శాంతి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెక్కిలాల లక్ష్మణ్‌రావు, టీఆర్ఎస్ నాయకులు చెక్కిలాల మోహన్‌రావు, మల్లయ్య, మురళి, అన్నపురెడ్డిపల్లి, పాల్వంచ, జానకీపురం, రామచంద్రపురం, ఆర్ఆర్‌బంజరు గ్రామాల నుండి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

10 టన్నుల బెల్లం పట్టివేత

కల్లూరు, జనవరి 3 : బెల్లం విక్రయించవద్దని ప్రభుత్వం, పోలీసులు పలు మార్లు హెచ్చరించినా అక్రమ వ్యాపారానికి అలవాటుపడిన వ్యాపారులు బెల్లం తరలిస్తుండడంతో పోలీసులు 10 టన్నుల బెల్లాన్ని పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... బుధవారం ఎస్ఐ పవన్ కుమార్‌కు అందిన సమాచారం మేరకు పది టన్నుల బెల్లాన్ని లారీ నుంచి దిగుమతి చేస్తుండగా పోలీసులు దాడి చేసి లారీని, బెల్లాన్ని స్వాధీనం చేసుకుని బెల్లం వ్యాపారులు లక్ష్మీప్రసన్న సూపర్ మార్కెట్‌కు చెందిన గెల్లా శ్రీను, కేపీకే సూపర్ మార్కెట్‌కు చెందిన మోటమర్రి వేణు, జీ.చంద్రశేఖర్‌లుగా గుర్తించి ఎక్సైజ్ ఎస్ఐ కుమారస్వామికి అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

లబ్ధిదారులకు రేషన్ సక్రమంగా అందించాలి

ఆర్డీవో కుముదిన్‌సింగ్

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ, జనవరి 3 : లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ అందించాలని ఆర్డీవో కుముదిని సింగ్ అన్నారు. బుధవారం పట్టణంలోని నెం.3 రేషన్ దుకాణంలో ఈపాస్ యంత్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈపాస్ మిషన్ ద్వారా చౌకధర దుకాణదారులకు పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయడం జరుగుతుందని, తూనికల్లో ఎటువంటి మోసాలు లేకుండా ఎలక్ట్రానిక్ కాంటాల ద్వారా సరుకులను అందించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని రేషన్‌షాపుల్లో గురువారం సాయంత్రం నాటికి అమలవుతుందని, దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దొడ్డా పుల్లయ్య, పౌరసరఫరాల ఉప తహసీల్దార్ రాములు, ఈపాస్ సర్వీసు ఇంజనీర్ మురళి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.


యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో తహసీల్దార్

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

వేంసూరు, జనవరి 3 : మండలపరిధిలోని లచ్చన్నగూడెం గ్రామ శివారులో కోడిపందేలు ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ పీ.వెంకన్న బుధవారం తెలిపారు. దాడులలో కోడిపందేలు ఆడుతున్న స్థావరంపై దాడి చేయగా ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.600, ఒక కోడిపుంజును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

కల్లూరులో...

కల్లూరు : కల్లూరు మండలపరిధిలోని లక్ష్మీపురంలో కోడిపందేల స్థావరంపై బుధవారం దాడి చేసినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. గ్రామంలోని పంగిడి చెరువు వద్ద కోడిపందేల స్థావరంపై దాడి చేసి 7గురు వ్యక్తులను, 5 కోడిపుంజులను, 2 ద్విచక్రవాహనాలను, రూ. 2350 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కాగా మరో 17 మంది పరారైనట్లు, మొత్తం 24 మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పాఠశాలకు విద్యార్థుల విరాళం

వేంసూరు, జనవరి 3 : మండలంలోని కుంచపర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలకు రూ.5వేలు విరాళం అందించారు. 2015–16 విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సీ పరీక్షలకు 17 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 11 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు పాఠశాలకు ఒక్కొక్కరు రూ.500చొప్పున విరాళం అందించారు. విరాళ అందించిన వారిలో ఆరెంపుల ఆనంద్ కుమార్, కిన్నెర చంటి, కిన్నెర మధు, భీమాల నవ్యశ్రీ, చిట్టిమాది నవ్యశ్రీ, భీమాల మానస, మగపర్తి చంద్రకళావతి, పంబి సౌజన్య, ఆరెంపుల శైలజ,ఆరెంపుల మాధవి, జమ్ముల రేవతిలు ఉన్నారు. వీరిని పాఠశాల హెచ్ఎం రాజారావు, సర్పంచ్ తులసి, ఎస్ఎంసీ చైర్మన్ బాలకృష్ణ, గ్రామపెద్దలు రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

సత్తుపల్లి, నమస్తే తెలంగాణ, జనవరి 3 : సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం మండల, పట్టణ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దిశ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సావిత్రిభాయి పూలే ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, ప్రతి విద్యార్థిని ఆమెను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, కోటగిరి సుధాకర్, మలిరెడ్డి మురళిరెడ్డి, రామిశెట్టి శ్రీను, ఫయాజ్ పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మట్టా దయానంద్, బీసీ సంఘం నాయకులు

ప్రభుత్వ పాఠశాలకు రూ.25వేల వితరణ

సత్తుపల్లి రూరల్ : పట్టణంలోని యుపీఎస్ రోడ్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దిశ జిల్లా కమిటీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ రూ.25వేలు వితరణగా అందించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదును హెచ్ఎం నక్కా రాజేశ్వరరావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పాఠశాలలో పూర్వ విద్యార్థినని, ఏ విద్యార్థి అయిన తాను చదివిన పాఠశాలను మరిచిపోకుండా ఒక స్థాయిలో ఉండి ఏదైనా ఒక సహాయం చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం కూడా రూ.25 వేలను వితరణగా అందించానన్నారు. ఇలా వరుసగా ఇంకా 8 సంవత్సరాలు వితరణ అందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో తన జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రాగమయి, చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు మట్టా ఆరోగ్యం, ఫయాజ్, కోటగిరి సుధాకర్, మలిరెడ్డి మురళిరెడ్డి, సుజాత, ఒంటెద్దు సాయిలు, మోటపోతుల వెంకటేశ్వర్‌రావు, మహేశ్, నీలాల నర్సింహులు, వేంసూరు, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల నుంచి అభిమానులు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


ఉపాధ్యాయులకు నగదు అందజేస్తున్న దయానంద్

కల్లూరులో...

కల్లూరు : దిశ జిల్లా కమిటీ సభ్యుడు, టీఆర్ఎస్ నాయకులు, ఆశా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు కల్లూరులో కృష్ణారెడ్డి, ఉబ్బన శ్రీనివాసరావు, మోహన్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన మట్టా దయానంద్ విజయ్‌కుమార్ కేక్ కట్ చేసి అందరికీ అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనంతరం పేదలకు ఆశా హాస్పటల్ హెల్త్ కార్డులను అందించారు.

వేంసూరులో...

వేంసూరు : దిశ జిల్లా కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు, ఆశా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని వృద్ధుల శరణాలయంలో టీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్‌ను తెప్పించి డాక్టర్ దయానంద్ విజయ్‌కుమార్‌చే కట్ చేయించారు. అనంతరం వృద్ధులకు కేకు తినిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ తక్కెళ్ళపాటి గోపాలకృష్ణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు మందపాటి వేణుగోపాల్ రెడ్డి, ఎండీ.ఫక్రుద్దీన్, గండ్ర నరోత్తమరెడ్డి, అబ్దుల్ రహీం, ఈసా, షేక్ నిజాముద్దీన్, కరుణాకర్, దయానంద్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి..

- రూ.16.93కోట్లతో వంతెనల నిర్మాణాలు
- రూ.5.66 కోట్లతో గ్రామాల్లో బీటీ రహదారులు
- అభివృద్ధిపై ఎమ్మెల్యే కోరం ప్రత్యేక దృష్టి


తుదిదశకు చేరుకున్న పారికలవాగు చెరువుపై నిర్మించిన హైలెవల్ వంతెన

టేకులపల్లి : గత మూడున్నరేళ్ల కిందట అభివృద్ధికి మైళ్ల దూరంలో నిలిచిన మండలం. వానకాలం వచ్చిందంటేచాలు ఎటు చూసినా మోకాటిలోతు బురదతో దర్శనమిచ్చే గ్రామాల వీధులు.. వేసవికాలం వచ్చిందంటే మంచి నీటి కోసం పరుగులు పెట్టే మండలం.. గ్రామీణ లింకు రహదారులు లేక డొంకదారుల్లో ప్రయాణం సాగించిన మండలం.. అదే మారుమూల టేకులపల్లి మండలం.. వాహనంపై ఏ గ్రామానికి వెళ్లాలన్న ప్రయాణానికి ముందే మనసులో కలవరం మొదలయ్యేది. గత ఐదు సంవత్సరాల క్రితం వరకు కూడా టేకులపల్లి నుండి బోడు గ్రామం వరకు ఒకేఒక్క బీటీ రోడ్డు మాత్రమే ఉందంటే అతిశయోక్తికాదు. వర్షం వచ్చి వాగులు పొంగితే రాకపోకలు బంద్. రోగం, నొప్పులు పరిస్థితులు చేయిదాటినా అంతా దేవుడిపై భారం వేస్తూ బతికిన రోజులున్నాయి. ఇలాంటి ఎన్నో గడ్డు పరిస్థితులను మండల ప్రజలు చవిచూశారు. కానీ గత మూడున్నరేళ్లలోనే ఎమ్మెల్యే కోరం కనకయ్య నియోజకవర్గ రూపురేఖలు మార్చాడు. ప్రస్తుతం మండలంలోని ఏగ్రామానికి వెళ్లాలన్న బీటీ రోడ్ల మీదనే ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. ఒకటి రెండు గ్రామాలకు మాత్రమే బీటీరోడ్లు మంజూరు కావాల్సి ఉంది. త్వరలో ఆ గ్రామాలకు కూడా బీటీలు వేసి ప్రజల అవస్థలను తొలగించేందుకు ప్రతిపాదనలు పంపించారు. గ్రామాగ్రామాన టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జాడలు కనిపిస్తున్నాయి.

రూ.16.93 కోట్లతో వంతెనల నిర్మాణం..

మండలంలోని గంగారం, బద్దుతండా, తడికలపూడి, బోడు, బేతంపూడి, కోయగూడెం పంచాయతీల్లోని వాగులు పొంగితే ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయాలు ఏర్పడేవి. దీంతో టీఆర్ఎస్ ప్రభుత్వం హైలెవల్ వంతెనలతో పాటుగా చెక్‌డ్యాంకమ్ వంతెనల నిర్మాణాలు చేపట్టింది. కోయగూడెం నుండి సులానగర్ వెళ్లే రహదారి మార్గంలో నాబార్డ్ నిధులు రూ.2.21 కోట్ల చెక్‌డ్యాంకమ్‌బ్రిడ్జిని, తడికలపూడి పంచాయతీ ఈర్యాతండా-కోక్యాతండా మధ్య పీఎంజీఎస్‌వై నిధులు రూ.76లక్షలతో హైలెవల్ వంతెన, బేతంపూడి పంచాయతీలో బేతంపూడి-అబ్బిరెడ్డిగూడెం వెళ్లే రహదారి మార్గంలో పెద వాగుపై నాబార్డ్ నిధులు రూ.3.05కోట్లతో చెక్‌డ్యాంకమ్‌బ్రిడ్జి నిర్మాణం, బద్దు తండా పంచాయతీలో మద్దిరాలతండా-బద్దుతండా రహదారి మార్గంలో పీఎంజీఎస్‌వై నిధులు రూ.1.70కోట్లతో హైలెవల్ వంతెన, బోడు పంచాయతీ బోడుకొత్తగూడెం-రోడ్డుగుంపు గ్రామాల మధ్య పీఎంజీఎస్‌వై నిధులు రూ.56లక్షలతో హైలెవల్ వంతెన, ఎర్రాయిగూడెం గ్రామ సమీపంలోని పెదవాగుపై పీఎంజీఎస్‌వై నిధులు రూ.1.90కోట్లతో హైలెవల్‌వంతెనల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదే విధంగా గంగారం పంచాయతీ మేళ్ల మడుగు-చింతోనిచెలక గ్రామాల మధ్య మొర్రెడువాగుపై నాబార్డ్ నిధులు రూ.4.50 కోట్లతో చెక్‌డ్యాంకమ్‌వంతెన నిర్మాణపనులు పూర్తికావడంతో పాటుగా తాజాగా మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అదే విధంగా బోడు పంచాయతీలోని పారికలవాగుచెరువు పై ఆర్‌అండ్‌బీ నిధులు రూ.2.25కోట్లతో చేపట్టిన హైలెవల్ వంతెన పనులు తుదిదశకు చేరుకున్నాయి.


పూర్తయిన మేళ్లమడుగు చెక్‌డ్యాం, వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల (ఫైల్)

రూ.5.66 కోట్లతో బీటీ రహదారుల నిర్మాణం..

మండలంలో 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ టీఎస్‌పీ నిధులు రూ.5.66 కోట్లతో ఎనిమిది గ్రామాలకు బీటీ రహదారులు మంజూరయ్యాయి. వీటిలో పెగళ్లపాడు పంచాయతీలోని రాంపురంతండాకు రూ.73లక్షలు, అదే పంచాయతీలోని మాలపల్లి బీటీ రహదారికి రూ .44లక్షలు, టేకులపల్లి పంచాయతీలోని కాలనీతండాకు రూ.22లక్షలు(సీసీరహదారి), బద్దుతండా పంచాయతీ కుంటల్ల గ్రామానికి రూ.96లక్షలు, బోడు పంచాయతీలోని పెట్రాంచెలక రహదారికి రూ.77లక్షలు, కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురంకు రూ.30లక్షలు, సులానగర్ పంచాయతీ చింతల్లంక రహదారికి రూ.77లక్షలు, శంభూనిగూడెం గుండ్లడుగు రహదారికి రూ.1.26కోట్లతో బీటీ రహదారి పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్రావెల్‌పనులు పూర్తి కాగా వచ్చే జనవరిలోగా బీటీలు వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా మండలంలోని మొక్కంపాడు తండా, తుమ్మలచెలక వెళ్లే రహదారులను కూడా వచ్చే టీఎస్‌పీ నిధులతో బీటీలుగా మార్చేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతో పాటుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ కారణంగా మొత్తంగా మండలంలో ఒకటిరెండు రోడ్లు మినహా ప్రజల రహదారి కష్టాలు దాదాపుగా తీరినట్టేనని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చిరస్థాయిగా నిలవడం ఖాయం...



ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి ఫలితంగానే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జాడలు కనిపిస్తున్నాయి. గత పాలకుల హయాంలో అభివృద్ధి శూన్యం. గ్రామీణ లింక్ మట్టిరహదారులను బీటీ రహదారులుగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు.

- కుంజా వీరభద్రం, సర్పంచ్, శంభూనిగూడెం

ఎమ్మెల్యే కోరం కృషిఫలితమే అభివృద్ధి..



గత నలభైయేళ్లుగా అభివృద్ధికి దూరంగా నిలిచిన టేకులపల్లి మండలాన్ని ప్రగతి పథంలో నిలుపుతున్న ఘనత ఎమ్మెల్యే కోరం కనకయ్యకు దక్కుతుంది. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం ఎంతగానో తాపత్రయపడుతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రతి పల్లెలో చిరస్థాయిగా నిలవడం ఖాయం.

- వెలదండి సత్యనారయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

బంగారు తెలంగాణ ఏర్పాటు లక్ష్యం..



సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే బంగారు తెలంగాణ దిశగా శరవేగంగా శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నా. నలభైయేళ్లుగా వెనుకబడిన ఇల్లెందు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపేందుకు కృషి చేస్తా. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి తుమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

- కోరం కనకయ్య, ఎమ్మెల్యే, ఇల్లెందు

ముత్తారం రామాలయంలో

రూ.1.10కోట్లతో అభివృద్ధి పనులు

- సీఎం కేసీఆర్ రాకతో దశతిరిగిన ఆలయ రూపురేఖలు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- శరవేగంగా నిర్మాణ పనులు
- పురాతన దేవాలయ విశిష్టత గుర్తించిన ప్రభుత్వం

ముదిగొండ : భక్తుల మనోభావాలకు అణుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. ఓ వైపు అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగుల వలే వేతనాలు, మరోవైపు దూపదీప నైవేద్యాలకు నజరానా ఇస్తుండటంతో సీఎం కేసీఆర్ భక్తుల మన్ననలు పొందుతున్నారు. రెండో భద్రాద్రిగా పేరుగాంచిన అత్యంత పురాతన విశిష్టత గల ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి సీఎం కేసీఆర్ రాకతో వరాల జల్లు కురిశాయి. రూ. 1.10 కోట్లతో ఆలయానికి కావాల్సిన అన్ని వనరులకు నిధులు మంజూరయ్యాయి. టెండర్లు ఖరారై సంబంధిత కాంట్రాక్టులు పనులు ప్రారంభించారు. సంక్రాంతి కల్లా పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవం చేయాలనే తలంపుతో ఉన్నారు.

భక్తుల ఇలవేల్పు ముత్తారం సీతారాములు

ముత్తారం సీతారామచంద్రస్వామి దేవాలయం అత్యంత ప్రాచీనమైనది. భద్రాద్రి రాముడే స్వయంగా ముత్తారంలో వెలిశాడని భక్తుల నమ్మకం. అన్ని ప్రాంతాల్లో శ్రీ సీతారామ కల్యాణం పగటిపూట జరుగుతుండగా, ఇక్కడ మాత్రం రాత్రివేళ సంధ్యాకాంతులలో అంగరంగ వైభవంగా జరగటం ఈ ఆలయ విశేషం. 16వ శతాబ్దంలో భక్తుడు వనం కృష్ణరాయలు ఇక్కడ రామాలయాన్ని నిర్మించి తనకున్న ఆస్థిలో తన కుమారులతో పాటు నాల్గవ వాటాగా150 ఎకరాలు ఆలయానికి సమర్పించాడని భక్తులు చెప్పుకుంటారు. నేటికీ ఆ భూమిమీద వచ్చే ఆదాయంతోనే దూపదీప నైవేద్యాలు ప్రతిరోజు తికాల నైవేద్యంతో జరుగుతూ, భద్రాచలంలో మాదిరి అన్ని పండుగలు, పర్వదినాలు ఇక్కడ నిర్వహిస్తుంటారు.


రూ.50లక్షలతో నిర్మిస్తున్న ధ్యాన మందిరం

ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ హామీ..

ఈ దేవాలయం చరిత్రను ఇదే గ్రామానికి చెందిన సీఎం సీపీఆర్‌వో వనం జ్వాలా నర్సింహారావు ద్వారా సీఎం కేసీఆర్ తెలుసుకొని 2015 ఫిబ్రవరిలో ముత్తారం వచ్చి రామాలయాన్ని సందర్శించారు. ఇక్కడి ప్రజానీకం, భక్తులు ముఖ్యమంత్రికి బ్రహ్మారథం పట్టారు. ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో దేవాలయం గురించి సర్పంచ్ తుపాకుల యెలగొండస్వామి సీఎం కేసీఆర్‌కు విన్నవించారు. స్పందించిన కేసీఆర్ వెంటనే భక్తుల మనోభావాలు తీర్చుతానని హామీ ఇచ్చారు.

రూ.1.10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధి పనుల కోసం రూ. 1.10కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. అందులో రూ.50 లక్షలతో ద్యానమందిరం, రూ.28 లక్షలతో కల్యాణ మండపం, ప్రహరీ, గ్రావెల్, రూ.8 లక్షలతో వాహనశాల, రూ.8 లక్షలతో అర్చకసదనం, భక్తులను ఆహ్వానిస్తూ వనంవారికృష్ణాపురం ఆర్‌అండ్‌బీ రోడ్డు వద్ద రూ.4.80 లక్షలతో స్వాగతతోరణం, సువర్ణాపురం ఆర్‌అండ్‌బీ రోడ్డువద్ద మరో రూ.4.80 లక్షలతో స్వాగతతోరణం, రూ.6 లక్షలతో రాజగోపురం ఎదుట వరండా నిర్మించటానికి నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే పనులు ప్రారంభమై త్వరితగతిన పనులు కొనసాగుతున్నాయి. దీంతోస్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ రుణం ఈ జన్మలో తీర్చుకోలేమని హారతులు అందిస్తున్నారు. తమ గ్రామానికి రావటంతో దేవాలయ రూపు రేఖలు మారిపోయాయని గ్రామస్తులు సంబురపడుతున్నారు.

నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి..



నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కల్యాణ మండపం నిర్మాణానికి కావాల్సిన స్థలం కంకిపాటి హనుమంతరావు దంపతులు వితరణ చేశారు. మిగతా భవనాలు కూడా భక్తులకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా నిర్మిస్తున్నాము. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయి.

-నారాయణాచార్యులు, దేవస్థాన ఈవో

సీఎం కేసీఆర్ రావటం మా అదృష్టం



సీఎం కేసీఆర్ మా గ్రామానికి రావటమే ఒక వరంగా భావిస్తున్నాము. దేవాలయ అభివృద్ధికి అన్ని ఏర్పాట్లు చేసుకోవటానికి నిధులు మంజూరు చేశారు. పూర్వీకులు ఇచ్చిన భూమి ద్వారా వచ్చే ఆదాయంతోనే దేవస్థాన పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి.

-వనం నరహరిరావు, దేవస్థాన చైర్మన్

కేసీఆర్ రుణం తీర్చుకోలేనిది..



సీఎం కేసీఆర్ దేవాలయానికి వచ్చినప్పుడు సమస్యలు విన్నవించాము. రూ.కోటి నిధులు మంజూరు చెయ్యడంతో సంతోష పడ్డాం.. ఇన్ని నిధులు వస్తాయని ఊహించలేదు. మేము ఎప్పుడూ సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

-తుపాకుల యెలగొండస్వామి, సర్పంచ్ ముత్తారం

నలుదిశలా 'ముత్తారం' విశిష్టత వ్యాపిస్తుంది..



ముత్తారం రామాలయాన్ని ఇంత ఘనంగా అభివృద్ధి చేయటం ఇక్కడి భక్తుల మనోభావాలను గౌరవించటమే. దీంతో ముత్తారం గ్రామ విశిష్టత నలుదిశలా వ్యాపిస్తోంది. ఇక్కడి భక్తుల ఆరాధ్య దైవం అయిన శ్రీరామచంద్రమూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం.

-ఏట్కూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ

ఇంటి ప్రాంగణంలో వెల్లివిరుస్తున్న పచ్చదనం





- గార్డెనింగ్‌తో ఇంటిని హరివిల్లుగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి
- నిత్యం మూడు గంటలు గార్డెనింగ్ పనులకు కేటాయింపు
- రంగురంగుల పూల మొక్కలతో శోభాయమానంగా దర్శనమిస్తున్న ఇల్లు
- పండించిన కూరగాయలనే ఇంట్లో వంటలకు వాడకం
- ఆర్గానిక్ మందులనే మొక్కలకు ఎరువుగా వినియోగం

బృందావనం..





రఘునాథపాలెం: అందాల కోసం ఆవరణంలో ఉండే చెట్లును నరికి చక్కని ఆర్కిటెక్చర్‌తో నిర్మాణం చేపట్టి అద్భుతమైన ఇంటీరియర్‌తో అలంకరించే రోజులివి. కానీ సహజ సిద్ధమైన మొక్కలతో వచ్చే పచ్చదనం మరెందులోనూ రాదంటున్నారు..ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి. మొక్కను కావాల్సిన ఆకారంగా మలిచి ఇంటి ప్రాంగణాన్నే అందమైన బృందావనంగా మార్చుకోవచ్చని నిరూపిస్తున్నారు. చిన్ననాటి నుంచి మొక్కలపై ఉన్న ప్రీతి..సొంతంగా గార్డెనింగ్ చేసుకునే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. సమయం దొరికిందంటే గార్డెనింగ్ పనులకే కేటాయిస్తారు. ఇంటి ప్రాంగణంలో పెరిగే ఏ మొక్కనైనా సరే చిన్న పిల్లల కంటే అపురూపంగా చూసుకుం టారు. మొక్క పెరుగుదలలో తేడాలున్నట్లు కన్పిస్తే అత్యంత జాగ్రత్తలు తీసుకుంటారు. సహజ సిద్ధమైన మందులనే ఎరువులుగా మొక్కలకు వాడుతారు. ఫలితంగా ఏడాదిన్నరలోనే ఆ ఇళ్లు అందమైన స్వర్గధామమైంది. వివిధ పనుల నిమిత్తం నిత్యం అనేక మంది ఖమ్మం ఎమ్మెల్యే ఇంటికి వెళ్తుంటారు. ఇంటి ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే గార్డెన్ సమీపింగానే వావ్..అనిపించే మొక్కల పెంపకం వెనుక ఉన్న వసంతలక్ష్మి విజయ రహస్యాన్ని అడుగుతుంటారు.

ఇంటిని చూసి..ఇల్లాలిని చూడు అన్నారు పెద్దలు. అందంగా అమరి ఉన్న ఇంటిని చూసి ఇల్లాలి గుణగణాలను తెలుసుకోవచ్చుననేది సామెతలోని పరమార్థం. అందులో ఏమాత్రం తీసిపోకుండా ఎమ్మెల్యే సతీమణి మహిళలకే స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మనం ఎవరైనా ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ మొక్కలు తీరొక్క పూలతో అందంగా దర్శనం ఇచ్చాయనుకోండి..మనసులో అబ్బా..అనుకోకుండా ఉండలేం. అంతటితో ఊరుకోకుండా..దగ్గరకెళ్లి ఆ మొక్కలకు ఉన్న పుష్పాలకు తనివి తీరా వీక్షించి అందాలను తరిస్తాం. మన ఇళ్లలో కూడా అలా మొక్కలు వేసు కొని అచ్చం అలాగే సంరక్షించుకోవాలని ఆలోచన చేస్తాం. పాటించ డంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తాం. కానీ పువ్వాడ వసంతలక్ష్మి తన ఇంట్లో వేసిన మొక్క మానై తీరొక్క పుష్పాలతో వచ్చిన వారికి కనువిందు చేస్తున్నాయి. ఇంటి పెరట్లో కాసే కూరగాయలను తినడంలో ఉన్న సం తృప్తి అంతాఇంత కాదంటున్నారు. ఆరోగ్యంతో పాటు మనమే పండించుకున్నామనే ఆనందం మనస్సును ఉత్తేజాన్ని నింపుతుందంటున్నారు. అందుకు ప్రత్యేక రక్షణతో అన్ని రకాల ఆకుపచ్చ కూరగాయలను ఇంటి ప్రాంగణంలోనే సాగు చేస్తున్నారు. ఇంటి ప్రాంగణమంతా అన్ని రకాల అందమైన పూల మొక్కలతో బృందావనంలా తీర్చిదిద్దారు.

ఎటు చూసినా పచ్చదనమే..

ప్రధాన గేటు నుంచే పచ్చదనం మొదల వుతుంది. ఇంటికి వెళ్లే దారికిరు వైపులా గ్రీనరీ, గడ్డి కళ్లు తిప్పుకోనియ్యావు. అంతేకాక పార్కులోని రకరకాల పూల మొక్కలు, చెట్లు రా..రమ్మంటూ ఆహ్వానిస్తుంటాయి. కాశ్మీర్, బెంగళూర్, బోకే ఫ్లవర్స్, షిరిడీ, రకాలతో పాటు నాటు గులాబీలు, స్లైడింగ్ ప్లాంట్స్ గార్డెన్‌లో అందంగా దర్శనమిస్తున్నాయి. వీటితో పాటు బిస్మార్క్ చామంతి, చిట్టి చామంతుల చెట్టు నిండా విరగబూసి శోభాయమానంగా చూసినవారికి కనులవిందు చేసేట్లు ఉన్నాయి. అంతేకాక కూరగాయల సాగు కోసం ప్రత్యేకంగా గ్రీనరీని ఏర్పాటు చేశారు. అందులో పాలకూర, బచ్చలకూర, చుక్కకూర, గోంగూర, వంకాయ, బెండకాయ వంటి పచ్చ కూర గాయలను సాగు చేస్తున్నారు. ఇంటి ప్రాంగణంలో పెరిగిన కూరగాయలనే నిత్యం ఇంట్లో వటకంగా వాడుతున్నట్లు ఎమ్మెల్యే సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి చెప్పారు. స్వయంగా పండించిన కూరగాయలను తినడంలో లభించే సంతృప్తి వర్ణించలేనిదంటున్నారు. తీరొక్క పండ్ల మొక్కలు కూడా ఇంటి ప్రాంగణంలో దర్శనమిస్తాయి. ఆపిల్, బొప్పాయి, వాటర్ ఆపిల్ వంటి పండ్లు ఇంటి ప్రాంగణంలోనే లభిస్తాయి. ఇంటి ప్రాంగ ణంలో పెరిగే ప్రతి మొక్కకు గోమూత్రం, పశువుల ఎరువులను వాడు తున్నట్లు ఆమె చెప్పారు. నీమ్ ఆయిల్ స్ప్రేతో పాటు, కోకోనట్ పిట్ వాడుతున్నట్లు తెలిపారు.

ఆర్గానిక్ ఎరువులతో క్యాన్సర్ దూరం..

మార్కెట్‌లో లభించే కూరగాయలతో క్యాన్సర్ వ్యాధులు తొందరగా దరిచేరే అవకాశం ఉంది. ఇంటి ప్రాంగణంలో ఉన్న కాసింత ప్రదేశంలోనైనా మనకు ఇష్టమైన కూరగాయలను సాగు చేసుకోవచ్చు. నీమ్ ఆయిల్, కోకోనట్ పిట్‌ను వాడితే నీటి వాడకం ఎక్కువ అవసరం ఉండదు. సమయం ఆదా అవుతుంది. ఆర్గానిక్ మందులను వాడటం వల్ల క్యాన్సర్‌కు దూరంగా ఉండవచ్చు. తీరక సమయం గార్డెనింగ్ పనులకు కేటాయిస్తే ఇంటిని అందమైన హరివిల్లుగా మార్చుకోవచ్చు.

-ఎమ్మెల్యే సతీమణి, పువ్వాడ వసంతలక్ష్మీ









గార్డెన్‌లో మొక్కలకు నీళ్లు పెడుతున్న ఎమ్మెల్యే అజయ్ సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి ఇంట్లో పండించే కూరగాయల మొక్కలను పరిశీలిస్తున్న దృశ్యం

శరవేగంగా అభివృద్ధి..

- రూ.16.93కోట్లతో వంతెనల నిర్మాణాలు
- రూ.5.66 కోట్లతో గ్రామాల్లో బీటీ రహదారులు
- అభివృద్ధిపై ఎమ్మెల్యే కోరం ప్రత్యేక దృష్టి

టేకులపల్లి : గత మూడున్నరేళ్ల కిందట అభివృద్ధికి మైళ్ల దూరంలో నిలిచిన మండలం. వానకాలం వచ్చిందంటేచాలు ఎటు చూసినా మోకాటిలోతు బురదతో దర్శనమిచ్చే గ్రామాల వీధులు.. వేసవికాలం వచ్చిందంటే మంచి నీటి కోసం పరుగులు పెట్టే మండలం.. గ్రామీణ లింకు రహదారులు లేక డొంకదారుల్లో ప్రయాణం సాగించిన మండలం.. అదే మారుమూల టేకులపల్లి మండలం.. వాహనంపై ఏ గ్రామానికి వెళ్లాలన్న ప్రయాణానికి ముందే మనసులో కలవరం మొదలయ్యేది. గత ఐదు సంవత్సరాల క్రితం వరకు కూడా టేకులపల్లి నుండి బోడు గ్రామం వరకు ఒకేఒక్క బీటీ రోడ్డు మాత్రమే ఉందంటే అతిశయోక్తికాదు. వర్షం వచ్చి వాగులు పొంగితే రాకపోకలు బంద్. రోగం, నొప్పులు పరిస్థితులు చేయిదాటినా అంతా దేవుడిపై భారం వేస్తూ బతికిన రోజులున్నాయి. ఇలాంటి ఎన్నో గడ్డు పరిస్థితులను మండల ప్రజలు చవిచూశారు. కానీ గత మూడున్నరేళ్లలోనే ఎమ్మెల్యే కోరం కనకయ్య నియోజకవర్గ రూపురేఖలు మార్చాడు. ప్రస్తుతం మండలంలోని ఏగ్రామానికి వెళ్లాలన్న బీటీ రోడ్ల మీదనే ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. ఒకటి రెండు గ్రామాలకు మాత్రమే బీటీరోడ్లు మంజూరు కావాల్సి ఉంది. త్వరలో ఆ గ్రామాలకు కూడా బీటీలు వేసి ప్రజల అవస్థలను తొలగించేందుకు ప్రతిపాదనలు పంపించారు. గ్రామాగ్రామాన టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జాడలు కనిపిస్తున్నాయి.

రూ.16.93 కోట్లతో వంతెనల నిర్మాణం..

మండలంలోని గంగారం, బద్దుతండా, తడికలపూడి, బోడు, బేతంపూడి, కోయగూడెం పంచాయతీల్లోని వాగులు పొంగితే ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయాలు ఏర్పడేవి. దీంతో టీఆర్ఎస్ ప్రభుత్వం హైలెవల్ వంతెనలతో పాటుగా చెక్‌డ్యాంకమ్ వంతెనల నిర్మాణాలు చేపట్టింది. కోయగూడెం నుండి సులానగర్ వెళ్లే రహదారి మార్గంలో నాబార్డ్ నిధులు రూ.2.21 కోట్ల చెక్‌డ్యాంకమ్‌బ్రిడ్జిని, తడికలపూడి పంచాయతీ ఈర్యాతండా-కోక్యాతండా మధ్య పీఎంజీఎస్‌వై నిధులు రూ.76లక్షలతో హైలెవల్ వంతెన, బేతంపూడి పంచాయతీలో బేతంపూడి-అబ్బిరెడ్డిగూడెం వెళ్లే రహదారి మార్గంలో పెదవాగుపై నాబార్డ్ నిధులు రూ.3.05కోట్లతో చెక్‌డ్యాంకమ్‌బ్రిడ్జి నిర్మాణం, బద్దుతండా పంచాయతీలో మద్దిరాలతండా-బద్దుతండా రహదారి మార్గంలో పీఎంజీఎస్‌వై నిధులు రూ.1.70కోట్లతో హైలెవల్ వంతెన, బోడు పంచాయతీ బోడుకొత్తగూడెం-రోడ్డుగుంపు గ్రామాల మధ్య పీఎంజీఎస్‌వై నిధులు రూ.56లక్షలతో హైలెవల్ వంతెన, ఎర్రాయిగూడెం గ్రామ సమీపంలోని పెదవాగుపై పీఎంజీఎస్‌వై నిధులు రూ.1.90కోట్లతో హైలెవల్‌వంతెనల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదే విధంగా గంగారం పంచాయతీ మేళ్లమడుగు-చింతోనిచెలక గ్రామాల మధ్య మొర్రెడువాగుపై నాబార్డ్ నిధులు రూ.4.50 కోట్లతో చెక్‌డ్యాంకమ్‌వంతెన నిర్మాణపనులు పూర్తికావడంతో పాటుగా తాజాగా మంత్రి తుమ్మల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అదే విధంగా బోడు పంచాయతీలోని పారికలవాగుచెరువు పై ఆర్అండ్‌బీ నిధులు రూ.2.25కోట్లతో చేపట్టిన హైలెవల్ వంతెన పనులు తుదిదశకు చేరుకున్నాయి.



పూర్తయిన మేళ్లమడుగు చెక్‌డ్యాం, వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల (ఫైల్)

రూ.5.66 కోట్లతో బీటీ రహదారుల నిర్మాణం..

మండలంలో 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ టీఎస్‌పీ నిధులు రూ.5.66 కోట్లతో ఎనిమిది గ్రామాలకు బీటీ రహదారులు మంజూరయ్యాయి. వీటిలో పెగళ్లపాడు పంచాయతీలోని రాంపురంతండాకు రూ.73లక్షలు, అదే పంచాయతీలోని మాలపల్లి బీటీ రహదారికి రూ .44లక్షలు, టేకులపల్లి పంచాయతీలోని కాలనీతండాకు రూ.22లక్షలు(సీసీరహదారి), బద్దుతండా పంచాయతీ కుంటల్ల గ్రామానికి రూ.96లక్షలు, బోడు పంచాయతీలోని పెట్రాంచెలక రహదారికి రూ.77లక్షలు, కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురంకు రూ.30లక్షలు, సులానగర్ పంచాయతీ చింతల్లంక రహదారికి రూ.77లక్షలు, శంభూనిగూడెం గుండ్లడుగు రహదారికి రూ.1.26కోట్లతో బీటీ రహదారి పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్రావెల్‌పనులు పూర్తి కాగా వచ్చే జనవరిలోగా బీటీలు వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా మండలంలోని మొక్కంపాడు తండా, తుమ్మలచెలక వెళ్లే రహదారులను కూడా వచ్చే టీఎస్‌పీ నిధులతో బీటీలుగా మార్చేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతో పాటుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ కారణంగా మొత్తంగా మండలంలో ఒకటిరెండు రోడ్లు మినహా ప్రజల రహదారి కష్టాలు దాదాపుగా తీరినట్టేనని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



తుదిదశకు చేరుకున్న పారికలవాగు చెరువుపై నిర్మించిన హైలెవల్ వంతెన

చిరస్థాయిగా నిలవడం ఖాయం...



ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి ఫలితంగానే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జాడలు కనిపిస్తున్నాయి. గత పాలకుల హయాంలో అభివృద్ధి శూన్యం. గ్రామీణ లింక్ మట్టిరహదారులను బీటీ రహదారులుగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు.

- కుంజా వీరభద్రం, సర్పంచ్, శంభూనిగూడెం

ఎమ్మెల్యే కోరం కృషిఫలితమే అభివృద్ధి..



గత నలభైయేళ్లుగా అభివృద్ధికి దూరంగా నిలిచిన టేకులపల్లి మండలాన్ని ప్రగతి పథంలో నిలుపుతున్న ఘనత ఎమ్మెల్యే కోరం కనకయ్యకు దక్కుతుంది. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోరం ఎంతగానో తాపత్రయపడుతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రతి పల్లెలో చిరస్థాయిగా నిలవడం ఖాయం.

- వెలదండి సత్యనారయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

బంగారు తెలంగాణ ఏర్పాటు లక్ష్యం..



సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో శ్రమిస్తున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే బంగారు తెలంగాణ దిశగా శరవేగంగా శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నా. నలభైయేళ్లుగా వెనుకబడిన ఇల్లెందు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపేందుకు కృషి చేస్తా. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి తుమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

- కోరం కనకయ్య, ఎమ్మెల్యే, ఇల్లెందు

ముత్తారం రామాలయంలో రూ.1.10కోట్లతో అభివృద్ధి పనులు

- సీఎం కేసీఆర్ రాకతో దశతిరిగిన ఆలయ రూపురేఖలు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు
- శరవేగంగా నిర్మాణ పనులు
- పురాతన దేవాలయ విశిష్టత గుర్తించిన ప్రభుత్వం

ముదిగొండ : భక్తుల మనోభావాలకు అణుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. ఓ వైపు అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగుల వలే వేతనాలు, మరోవైపు దూపదీప నైవేద్యాలకు నజరానా ఇస్తుండటంతో సీఎం కేసీఆర్ భక్తుల మన్ననలు పొందుతున్నారు. రెండో భద్రాద్రిగా పేరుగాంచిన అత్యంత పురాతన విశిష్టత గల ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి సీఎం కేసీఆర్ రాకతో వరాల జల్లు కురిశాయి. రూ. 1.10 కోట్లతో ఆలయానికి కావాల్సిన అన్ని వనరులకు నిధులు మంజూరయ్యాయి. టెండర్లు ఖరారై సంబంధిత కాంట్రాక్టులు పనులు ప్రారంభించారు. సంక్రాంతి కల్లా పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవం చేయాలనే తలంపుతో ఉన్నారు.

భక్తుల ఇలవేల్పు ముత్తారం సీతారాములు

ముత్తారం సీతారామచంద్రస్వామి దేవాలయం అత్యంత ప్రాచీనమైనది. భద్రాద్రి రాముడే స్వయంగా ముత్తారంలో వెలిశాడని భక్తుల నమ్మకం. అన్ని ప్రాంతాల్లో శ్రీ సీతారామ కల్యాణం పగటిపూట జరుగుతుండగా, ఇక్కడ మాత్రం రాత్రివేళ సంధ్యాకాంతులలో అంగరంగ వైభవంగా జరగటం ఈ ఆలయ విశేషం. 16వ శతాబ్దంలో భక్తుడు వనం కృష్ణరాయలు ఇక్కడ రామాలయాన్ని నిర్మించి తనకున్న ఆస్థిలో తన కుమారులతో పాటు నాల్గవ వాటాగా150 ఎకరాలు ఆలయానికి సమర్పించాడని భక్తులు చెప్పుకుంటారు. నేటికీ ఆ భూమిమీద వచ్చే ఆదాయంతోనే దూపదీప నైవేద్యాలు ప్రతిరోజు తికాల నైవేద్యంతో జరుగుతూ, భద్రాచలంలో మాదిరి అన్ని పండుగలు, పర్వదినాలు ఇక్కడ నిర్వహిస్తుంటారు.



రూ.50లక్షలతో నిర్మిస్తున్న ధ్యాన మందిరం

ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ హామీ..

ఈ దేవాలయం చరిత్రను ఇదే గ్రామానికి చెందిన సీఎం సీపీఆర్వో వనం జ్వాలా నర్సింహారావు ద్వారా సీఎం కేసీఆర్ తెలుసుకొని 2015 ఫిబ్రవరిలో ముత్తారం వచ్చి రామాలయాన్ని సందర్శించారు. ఇక్కడి ప్రజానీకం, భక్తులు ముఖ్యమంత్రికి బ్రహ్మరథం పట్టారు. ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో దేవాలయం గురించి సర్పంచ్ తుపాకుల యెలగొండస్వామి సీఎం కేసీఆర్‌కు విన్నవించారు. స్పందించిన కేసీఆర్ వెంటనే భక్తుల మనోభావాలు తీర్చుతానని హామీ ఇచ్చారు.

రూ.1.10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధి పనుల కోసం రూ. 1.10కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. అందులో రూ.50 లక్షలతో ద్యానమందిరం, రూ.28 లక్షలతో కల్యాణ మండపం, ప్రహరీ, గ్రావెల్, రూ.8 లక్షలతో వాహనశాల, రూ.8 లక్షలతో అర్చకసదనం, భక్తులను ఆహ్వానిస్తూ వనంవారికృష్ణాపురం ఆర్అండ్‌బీ రోడ్డు వద్ద రూ.4.80 లక్షలతో స్వాగతతోరణం, సువర్ణాపురం ఆర్అండ్‌బీ రోడ్డువద్ద మరో రూ.4.80 లక్షలతో స్వాగతతోరణం, రూ.6 లక్షలతో రాజగోపురం ఎదుట వరండా నిర్మించటానికి నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే పనులు ప్రారంభమై త్వరితగతిన పనులు కొనసాగుతున్నాయి. దీంతోస్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ రుణం ఈ జన్మలో తీర్చుకోలేమని హారతులు అందిస్తున్నారు. తమ గ్రామానికి రావటంతో దేవాలయ రూపు రేఖలు మారిపోయాయని గ్రామస్తులు సంబురపడుతున్నారు.

నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి..



నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కల్యాణ మండపం నిర్మాణానికి కావాల్సిన స్థలం కంకిపాటి హనుమంతరావు దంపతులు వితరణ చేశారు. మిగతా భవనాలు కూడా భక్తులకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా నిర్మిస్తున్నాము. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయి.

-నారాయణాచార్యులు, దేవస్థాన ఈవో

సీఎం కేసీఆర్ రావటం మా అదృష్టం



సీఎం కేసీఆర్ మా గ్రామానికి రావటమే ఒక వరంగా భావిస్తున్నాము. దేవాలయ అభివృద్ధికి అన్ని ఏర్పాట్లు చేసుకోవటానికి నిధులు మంజూరు చేశారు. పూర్వికులు ఇచ్చిన భూమి ద్వారా వచ్చే ఆదాయంతోనే దేవస్థాన పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి.

-వనం నరహరిరావు, దేవస్థాన చైర్మన్

కేసీఆర్ రుణం తీర్చుకోలేనిది..



సీఎం కేసీఆర్ దేవాలయానికి వచ్చినప్పుడు సమస్యలు విన్నవించాము. రూ.కోటి నిధులు మంజూరు చెయ్యడంతో సంతోష పడ్డాం.. ఇన్ని నిధులు వస్తాయని ఊహించలేదు. మేము ఎప్పుడూ సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

-తుపాకుల యెలగొండస్వామి, సర్పంచ్ ముత్తారం

నలుదిశలా 'ముత్తారం' విశిష్టత వ్యాపిస్తుంది..



ముత్తారం రామాలయాన్ని ఇంత ఘనంగా అభివృద్ధి చేయటం ఇక్కడి భక్తుల మనోభావాలను గౌరవించటమే. దీంతో ముత్తారం గ్రామ విశిష్టత నలుదిశలా వ్యాపిస్తోంది. ఇక్కడి భక్తుల ఆరాధ్య దైవం అయిన శ్రీరామచంద్రమూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం.

-ఏట్కూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ

ఇంటి ప్రాంగణంలో వెల్లివిరుస్తున్న పచ్చదనం





- గార్డెనింగ్‌తో ఇంటిని హరివిల్లుగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి
- నిత్యం మూడు గంటలు గార్డెనింగ్ పనులకు కేటాయింపు
- రంగురంగుల పూల మొక్కలతో శోభాయమానంగా దర్శనమిస్తున్న ఇల్లు
- పండించిన కూరగాయలనే ఇంట్లో వంటలకు వాడకం
- ఆర్గానిక్ మందులనే మొక్కలకు ఎరువుగా వినియోగం

బృందావనం..





రఘునాథపాలెం: అందాల కోసం ఆవరణంలో ఉండే చెట్టును నరికి చక్కని ఆర్కిటెక్చర్‌తో నిర్మాణం చేపట్టి అద్భుతమైన ఇంటీరియర్‌తో అలంకరించే రోజులివి. కానీ సహజ సిద్ధమైన మొక్కలతో వచ్చే పచ్చదనం మరెందులోనూ రాదంటున్నారు..ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి. మొక్కను కావాల్సిన ఆకారంగా మలిచి ఇంటి ప్రాంగణాన్నే అందమైన బృందావనంగా మార్చుకోవచ్చని నిరూపిస్తున్నారు. చిన్ననాటి నుంచి మొక్కలపై ఉన్న ప్రీతి..సొంతంగా గార్డెనింగ్ చేసుకునే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. సమయం దొరికిందంటే గార్డెనింగ్ పనులకే కేటాయిస్తారు. ఇంటి ప్రాంగణంలో పెరిగే ఏ మొక్కనైనా సరే చిన్న పిల్లల కంటే అపురూపంగా చూసుకుం టారు. మొక్క పెరుగుదలలో తేడాలున్నట్లు కన్పిస్తే అత్యంత జాగ్రత్తలు తీసుకుంటారు. సహజ సిద్ధమైన మందులనే ఎరువులుగా మొక్కలకు వాడుతారు. ఫలితంగా ఏడాదిన్నరలోనే ఆ ఇళ్లు అందమైన స్వర్గధామమైంది. వివిధ పనుల నిమిత్తం నిత్యం అనేక మంది ఖమ్మం ఎమ్మెల్యే ఇంటికి వెళ్తుంటారు. ఇంటి ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే గార్డెన్ సమీపింగానే వావ్..అనిపించే మొక్కల పెంపకం వెనుక ఉన్న వసంతలక్ష్మి విజయ రహస్యాన్ని అడుగుతుంటారు.

ఇంటిని చూసి..ఇల్లాలిని చూడు అన్నారు పెద్దలు. అందంగా అమరి ఉన్న ఇంటిని చూసి ఇల్లాలి గుణగణాలను తెలుసుకోవచ్చుననేది సామెతలోని పరమార్థం. అందులో ఏమాత్రం తీసిపోకుండా ఎమ్మెల్యే సతీమణి మహిళలకే స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మనం ఎవరైనా ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ మొక్కలు తీరొక్క పూలతో అందంగా దర్శనం ఇచ్చాయనుకోండి..మనసులో అబ్బా..అనుకోకుండా ఉండలేం. అంతటితో ఊరుకోకుండా..దగ్గరకెళ్లి ఆ మొక్కలకు ఉన్న పుష్పాలకు తనివి తీరా వీక్షించి అందాలను తరిస్తాం. మన ఇళ్లలో కూడా అలా మొక్కలు వేసు కొని అచ్చం అలాగే సంరక్షించుకోవాలని ఆలోచన చేస్తాం. పాటించ డంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తాం. కానీ పువ్వాడ వసంతలక్ష్మి తన ఇంట్లో వేసిన మొక్క మానై తీరొక్క పుష్పాలతో వచ్చిన వారికి కనువిందు చేస్తున్నాయి. ఇంటి పెరట్లో కాసే కూరగాయలను తినడంలో ఉన్న సం తృప్తి అంతాఇంత కాదంటున్నారు. ఆరోగ్యంతో పాటు మనమే పండించుకున్నామనే ఆనందం మనస్సును ఉత్తేజాన్ని నింపుతుందంటున్నారు. అందుకు ప్రత్యేక రక్షణతో అన్ని రకాల ఆకుపచ్చ కూరగాయలను ఇంటి ప్రాంగణంలోనే సాగు చేస్తున్నారు. ఇంటి ప్రాంగణమంతా అన్ని రకాల అందమైన పూల మొక్కలతో బృందావనంలా తీర్చిదిద్దారు.

ఎటు చూసినా పచ్చదనమే..

ప్రధాన గేటు నుంచే పచ్చదనం మొదల వుతుంది. ఇంటికి వెళ్లే దారికిరు వైపులా గ్రీనరీ, గడ్డి కళ్లు తిప్పుకోనియ్యవు. అంతేకాక పార్కులోని రక రకాల పూల మొక్కలు, చెట్లు రా..రమ్మంటూ ఆహ్వానిస్తుంటాయి. కాశ్మీర్, బెంగళూర్, బోకే ఫ్లవర్స్, షిరిడీ, రకాలతో పాటు నాటు గులాబీలు, స్లైడింగ్ ప్లాంట్స్ గార్డెన్‌లో అందంగా దర్శనమిస్తున్నాయి. వీటితో పాటు బిస్మార్క్ చామంతి, చిట్టి చామంతుల చెట్లు నిండా విరగబూసి శోభాయమానంగా చూసినవారికి కనులవిందు చేసేట్లు ఉన్నాయి. అంతేకాక కూరగాయల సాగు కోసం ప్రత్యేకంగా గ్రీనరీని ఏర్పాటు చేశారు. అందులో పాలకూర, బచ్చలకూర, చుక్కకూర, గోంగూర, వంకాయ, బెండకాయ వంటి పచ్చ కూర గాయలను సాగు చేస్తున్నారు. ఇంటి ప్రాంగణంలో పెరిగిన కూరగాయలనే నిత్యం ఇంట్లో వటకంగా వాడుతున్నట్లు ఎమ్మెల్యే సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి చెప్పారు. స్వయంగా పండించిన కూరగాయలను తినడంలో లభించే సంతృప్తి వర్ణించలేనిదంటున్నారు. తీరొక్క పండ్ల మొక్కలు కూడా ఇంటి ప్రాంగణంలో దర్శనమిస్తాయి. ఆపిల్, బొప్పాయి, వాటర్ ఆపిల్ వంటి పండ్లు ఇంటి ప్రాంగణంలోనే లభిస్తాయి. ఇంటి ప్రాంగ ణంలో పెరిగే ప్రతి మొక్కకు గోమూత్రం, పశువుల ఎరువులను వాడు తున్నట్లు ఆమె చెప్పారు. నీమ్ ఆయిల్ స్ప్రేతో పాటు, కోకోనట్ పిట్ వాడుతున్నట్లు తెలిపారు.

ఆర్గానిక్ ఎరువులతో క్యాన్సర్ దూరం..

మార్కెట్‌లో లభించే కూరగాయలతో క్యాన్సర్ వ్యాధులు తొందరగా దరిచేరే అవకాశం ఉంది. ఇంటి ప్రాంగణంలో ఉన్న కాసింత ప్రదేశంలోనైనా మనకు ఇష్టమైన కూరగాయలను సాగు చేసుకోవచ్చు. నీమ్ ఆయిల్, కోకోనట్ పిట్‌ను వాడితే నీటి వాడకం ఎక్కువ అవసరం ఉండదు. సమయం ఆదా అవుతుంది. ఆర్గానిక్ మందులను వాడటం వల్ల క్యాన్సర్‌కు దూరంగా ఉండవచ్చు. తీరక సమయం గార్డెనింగ్ పనులకు కేటాయిస్తే ఇంటిని అందమైన హరివిల్లుగా మార్చుకోవచ్చు.

-ఎమ్మెల్యే సతీమణి, పువ్వాడ వసంతలక్ష్మి









గార్డెన్‌లో మొక్కలకు నీళ్లు పెడుతున్న ఎమ్మెల్యే అజయ్ సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి   ఇంట్లో పండించే కూరగాయల మొక్కలను పరిశీలిస్తున్న దృశ్యం

మధిర

ntnews.com ntkhammam.com

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



కేక్ కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకుడు కోట రాంబాబు

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి 3: మండల పరిధి కృష్ణాపురం గ్రామంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు, కేవీఆర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కోట రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించారని, అంతేకాకుండా పలు పాఠశాలలను స్థాపించిన ఘనత ఆమెదేనని, తన భర్తతో కలిసి సత్యశోధక్ సమాజ్ ప్రారంభించి బాల్య వివాహాలు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాలకు పోరాటం చేశారన్నారు. మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ... సమాజంలో సకల వివక్షలకు చదువు లేకపోవడమేనని సావిత్రిబాయిపూలే ఆనాడే గుర్తించారని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ.రమాదేవి అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.పద్మావతి అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు టీ.ఆంజనేయులు, డాక్టర్ కోట రాంబాబు, ఎం.కస్తూరిబాయి తదితరులు పాల్గొన్నారు. సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని సీఐ సీ.హెచ్.శ్రీధర్, డాక్టర్ కోట రాంబాబు అన్నారు. స్థానిక తేళ్లవసంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

బోనకల్లులో...

బోనకల్లు, జనవరి 3: మహిళా సాధికారతకు సావిత్రి బాయ్‌పూలే పాటుపడ్డారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.రవిబాబు, జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అంజలి, ఎన్ఎస్ఎస్ పీవో తిరుపతిరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జ్యోతిరావుబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1852లో మహిళా సేవామండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించిందన్నారు. 1873లో తన భర్తతో కలిసి సత్యశోధక్ సమాజ్‌ను ప్రారంభించి బాల్య వివాహాలు, మూఢనమ్మకాలకు సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలకు పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, మోహన్, నాగేంద్రరావు, పద్మావతి, రాజేంద్ర, ధనలక్ష్మీ, ఏ.వీ.ఎం.కృష్ణ, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, సత్యావతి, అమృతరాణి, నాగరాజు, యోహన్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పలు పార్టీ కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు.

కస్తూర్భాగాంధీ విద్యాలయంలో ...: స్థానిక కస్తూర్భాగాంధీ విద్యాలయంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం మహిళా టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి ఎంఈవో ఇందిరాజ్యోతి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ మహిళలకు విద్యాహక్కులు కల్పించడంలో ఆమె ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాగరత్నం, కమలవాహిని, రాణి, గుగులోతు రామకృష్ణ, వల్లంకొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతకానిలో...

చింతకాని : మండల పరిధి లచ్చగూడెం గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో జాతీయ మహిళా ఫోరం ఆధ్వర్యంలో సావిత్రిభాయ్‌పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నవాబ్‌పాషా, ఎంపీపీ దాసరి సామ్రాజ్యం మాట్లాడుతూ నేటికీ సావిత్రిభాయ్‌పూలే జయంతి వేడుకలను జరుపుకుంటున్నామంటే ఆమె వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కూరపాటి తీరీషా, ఎంఈఓ అబ్రహం, నాగలక్ష్మీ, తెలంగాణ రాష్ట్ర జాతీయ మహిళా ఫోరం కన్వీనర్ దుర్గాభవాని, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఎస్‌కె మీరాహుస్సేన్, నాగేశ్వరరావు, పుష్పావళి, కళావతి, నాగేంద్ర, మౌనిక, మంజుల, వెంకటలక్ష్మీ, నాగమణి, గీత, మనోరమ, కాంచన, మాధవి తదితరులు పాల్గొన్నారు.





మధిర :మాట్లాడుతున్న యూటీఎఫ్ నాయకురాలు రమాదేవి, బోనకల్లు : సావిత్రిబాయ్‌పూలే జయంతి వేడుకలు

సమస్యల పరిష్కారానికి సహకరించాలి



పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి 3: పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, కమిషనర్ ఎం.దేవేందర్ అన్నారు. పంచాయతీ పరిధిలోని 3, 9, 10, 11 వార్డుల్లో బుధవారం పర్యటించిన సందర్భంగా వారు మాట్లాడుతూ తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా పంచాయతీ ట్రాక్టర్లకు అందించాలని ప్రజలకు సూచించారు. మురుగుకాలువలను వెల్లవేసి బ్లీచింగ్ చల్లాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పుచ్చకాయల వెంకటనారాయణ, నంద్రు శారమ్మ, కర్నాటి సూరయ్య, పెరుమాళ్లపల్లి ప్రకాశ్‌రావు, నాయకులు మొండితోక సుధాకర్, మల్లవరపు అప్పారావు, నంద్రు ఆనందరావు, మెప్మా టీఎంసీ జీ.సుజాత, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ముగిసిన గ్రామసభలు



గ్రామసభల గురించి తెలియజేస్తున్న అధికారులు

బోనకల్లు, జనవరి 3: మండలంలో జరుగుతున్న గ్రామసభలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా మండలంలోని లక్ష్మీపురం, తూటికుంట్ల, రామాపురం, ముష్టికుంట్ల, రాయన్నపేట గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఆయా గ్రామాల అభివృద్ధి పనులపై ప్రణాళికలు, చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామసభల్లో వివరించడం వంటి కార్యక్రమాలను అధికారులు ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధికి దరఖాస్తులు స్వీకరించి వాటిని గ్రామసభల్లో ఆమోదించేలా వివరించారు. ఈవోఆర్డీ గీతాశ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అనే విషయాలను తెలుసుకొని సంబంధిత నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నేతకు దక్కిన గౌరవం



సమావేశంలో మాట్లాడుతున్న బొబ్బిళ్లపాటి బాబురావు

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటు పట్ల తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి బొబ్బిళ్లపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఓయూ జేఏసీ నుంచి ప్రాతినిధ్యం వహించి యావత్ విద్యార్థి లోకాన్ని ఉద్యమం వైపు నడిపించిన ఘనత ఎర్రోళ్ల శ్రీనివాస్‌దని అన్నారు. విద్యార్థి నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గుగులోతు కృష్ణనాయక్, దోర్నాల దినకర్‌బాబు, పగిడిపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లు తొలగించాలి



ఆటో స్టార్టర్లను తొలగిస్తున్న దృశ్యం

చింతకాని, జనవరి 3 : రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకోవాలనే లక్ష్యంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుండి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారని, రైతులు తమ మోటర్లకు అమర్చిన ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలని మండల వ్యవసాయాధికారి కాసర అనీల్‌కుమార్ తెలిపారు. బుధవారం రైతు సమన్వయ సమితి సభ్యులు, వ్యవసాయ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో ఆటో స్టార్టర్లను తొలగింపుపై అవగాహన కలిగించి మాట్లాడుతూ ఆటోమెటిక్ స్టార్టర్లు ఉండటం వలన కరెంటు వచ్చి పోయినప్పుడు ట్రాన్స్‌పార్మర్లు కాలిపోయే ప్రమాదం ఉందని, అలాగే 24 గంటల విద్యుత్‌ను వాడటం వలన భూగర్బ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని రైతులు ఈ విషయం దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ కిలారు మనోహర్, చింతకాని సహకార సంఘాధ్యక్షులు కోలేటి సూర్యప్రకాష్‌రావు, చెన్నకేశవస్వామి దేవస్థాన చైర్మన్ పొనుగోటి రత్నాకర్, అనంతసాగర్, వందనం రైతుసమన్వయ సమితి కన్వీనర్లు నూతనపాటి వెంకటేశ్వరరావు, నారపోగు వెంకటేశ్వర్లు, చింతకాని గ్రామశాఖాధ్యక్షులు పఠాన్‌షబ్బీర్‌ఖాన్, గంటెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో బోరు ఏర్పాటు


మధిర, నమస్తేతెలంగాణ, జనవరి 3: మధిర పట్టణ మిలీనియం పాఠశాల డైరెక్టర్ కొలగాని శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో 15వ వార్డు లో బుధవారం బోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంతంలో బోరు లేక ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయ్‌కుమార్ తన దృష్టికి తీసుకురావడంతో స్పందించి ఆర్థిక వితరణ అందజేసినట్లు పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ బోరు ఏర్పాటుకు సహకరించిన కొలగాని శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

నిత్యవసరాల వితరణ

ఎర్రుపాలెం, జనవరి 3: మండల పరిధిలోని రాజులదేవరపాడు గ్రామంలో గల అమ్మనాన్న వృద్ధాశ్రమానికి బుధవారం వాసవిక్లబ్, వనితక్లబ్, కన్యకక్లబ్ ఊటూకూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పద్మనాభుని చిననరసింహారావు నిత్యవసర సరుకులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీ.దుర్గాప్రసన్న, పీ.సర్వేశ్వరరావు, నాగేంద్రరావు, నేరళ్ల స్వాతి, నేరెళ్ల యుగంధర్, రమాదేవి, సౌభాగ్యలక్ష్మీ, పద్మనాభుని పుల్లమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు నగదు వితరణ ..: మండల పరిధిలోని సత్యనారాయణపురం ప్రభుత్వ పాఠశాలకు వెలిమెల రాంబాబు జ్ఞాపకార్ధం వారి కుమార్తె మౌనిక, వెంకటేశ్వరరావులు రూ.5 వేలు నగదు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిట్టల శివయ్య, ఎంఈవో వై.ప్రభాకర్‌లు మాట్లాడారు. అనంతరం దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎలిజిబెత్ రాణి, కే.నాగరాజు, ఆర్.సురోష్, వై.కళావతి, ప్రధానోపాధ్యాయుడు ఎం.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జమలాపురంలో సినీనటుడు కొండలరావు ప్రత్యేక పూజలు



స్వామివారి శేషవస్త్రాలను బహుకరిస్తున్న ఆలయ ఈవో

ఎర్రుపాలెం, జనవరి3: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ప్రముఖ సీనినటుడు, రచయిత రావి కొండలరావు దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఏ.వీ.రమణమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి స్వామివారి తీర్థపరసాదాలు, స్వామివారి శేషవస్త్రాలు బహుకరించారు. వీరితో పాటు జమలాపురంపు గోపాలకిషన్‌రావు, టీవీ యాంకర్ కృష్ణవేణి, బసవరాజు ఉపేందర్‌లు ఉన్నారు.

సర్పంచ్‌లకు అవగాహన సదస్సు

ఎర్రుపాలెం, జనవరి 3: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేందర్‌నగర్‌లో జరిగిన థిమాటిక్ అంశాలపై సర్పంచ్‌లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ముగ్గురు సర్పంచ్‌లను ఎంపిక చేశారు. ఖమ్మం జిల్లా నుంచి మామూనూరు సర్పంచ్ గూడూరు రమణారెడ్డితో పాటు, మధిర మండలం నుంచి చావలి రామరాజు, వైరా మండలం నుంచి రామకరుణాకర్‌రెడ్డిలను ఎంపిక చేశారు. వీరిని బెస్టుఫార్‌మెన్స్ సర్పంచ్‌లుగా ఎంపిక చేశారు. బెస్టుపర్‌ఫార్‌మెన్స్ సర్పంచ్‌గా గూడూరు రమణారెడ్డిని ఎంపిక చేయడం పట్ల పలువురు అభినందించారు.

టీఆర్ఎస్ నాయకుల నివాళి



నివాళులు అర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మధిర, నమస్తే తెలంగాణ, జనవరి3: మండల పరిధి వంగవీడు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త దోర్నాల సుందర్‌రావు మృతిచెందగా ఆయన మృతదేహాన్ని టీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగాల కమల్‌రాజు, జడ్పీటీసీ మూడ్ ప్రియాంక, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు యన్నం కోటేశ్వరరావు, సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మక్కసారలమ్మ జాతరకు నిధులు కేటాయించండి...

- కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖ

ఖమ్మం నమస్తేతెలంగాణ, జనవరి 3: సమ్మక్క సారలమ్మ జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, ఆ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజ్మీరా సీతారాం నాయక్‌లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతరయొక్క ప్రాధాన్యతను కేంద్రానికి వివరించారు. జయశంకర్ జిల్లాలోని తాడ్వాయి మండలంలో గల సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండేళ్ల కోసారి వస్తుందని, ఆ జాతరకు కోట్లాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. 1996లోనే అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, కానీ నేటికీ ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. 2018లో జరగబోయే జాతరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 80 కోట్ల నిధులను విడుదల చేసిందని, ఈసారి జరుగబోయే జాతరకు దేశ నలుమూలల నుంచి కోట్ల సంఖ్యలో, విదేశాల నుంచి సైతం భక్తులు హాజరయ్యే అవకాశముందన్నారు. ఇంత ప్రాధాన్యత గల ఈ జాతరకు కేంద్రం నుంచి మరిన్ని నిధులు కేటాయించి, గిరిజన పండుగ సత్తాను ప్రపంచ నలుమూలలా చాటిచెప్పేందుకు అవకాశం కల్పించాలని కోరారు.



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజ్మీర సీతారాంనాయక్ తదితరులు



ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

24 గంటల విద్యుత్ సరఫరాతో

కొత్త చరిత్ర సృష్టించిన సీఎం కేసీఆర్

- రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా అద్భుతం

- రైతుల కరెంటు కష్టాలకు శాశ్వత విముక్తి

- వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్



వైరా, నమస్తే తెలంగాణ, జనవరి 3 : రాష్ట్రంలో రైతులందరికీ నూతన సంవత్సరం కానుకగా వ్యవసాయానికి 24గంటలు నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త చరిత్ర సృష్టించారని వైరా ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. వైరాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించి దేశంలోనే ఆ ఘనత సాధించిన తొలి ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర ఎక్కారన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా అందించడం మహా అద్భుతమని,ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు అరకొరగా విద్యుత్‌ను అందించి వారిని అప్పటి పాలకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో కేవలం మూడున్నరేళ్ళ కాలంలోనే వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాను ప్రభుత్వం అన్నదాతల కోసం కొత్త సంవత్సరం కానుకగా అందించిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తూ దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 24గంటల విద్యుత్ సరఫరాను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశంసించడం సీఎం కేసీఆర్ ప్రజారంజక పాలనకు నిదర్శనమన్నారు. రైతుల కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతుందని, సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని ఎమ్మెల్యే మదన్‌లాల్ కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారనుందన్నారు. సీఎం కేసీఆర్, ప్రభుత్వం 24గంటల విద్యుత్ వ్యవసాయానికి అందిస్తుండటంతో యావత్తు భారతదేశం మొత్తం హర్షిస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం అంధకారమవుతుందని అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే మదన్ లాల్ గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం 24గంటల విద్యుత్ అందిస్తూ అప్పటి వాదనలను సమర్ధవంతంగా ఆచరణాత్మకంగాతిప్పికొట్టారని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంతో రాష్ట్రంలోని రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ రైతాంగ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. రైతుల కోసం ఈ ఏడాది నుంచి పెట్టుబడుల కోసం ఖరీఫ్, రబీలకు కలుపుకొని ఎకరాకు రూ.8వేలను ప్రభుత్వం అందించనుందని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లో పత్రికలు సైతం తెలంగాణను చూసి నేర్చుకోండంటూ సూచనలు చేయడం తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. భవిష్యత్‌లో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయనుందని స్పష్టం చేశారు. రైతాంగ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతులంతా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లానాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, వనమా విశ్వేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, పట్టణ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు మండేపూడి సత్యనారాయణ, షేక్ సోందు సాహెబ్, షేక్ పాషా, దొడ్డా జగన్మోహన్‌రావు, మాదినేని సునీత, పర్సా వెంకటగౌడ్, ముదిగొండ్ల పుల్లయ్య, పమ్మి తిరుమలరావు, బత్తుల లింగారావు, షేక్ కౌసర్, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

రవాణా వ్యవస్థను జిల్లాలో పటిష్టం చేస్తా..

- ఇంచార్జ్ టీడీవోగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌నాయక్



రఘునాథపాలెం, జనవరి 3: పెరుగుతున్న ట్రాఫిక్..అవగాహన లేని డ్రైవర్లు..సక్రమంగా లేని రహదారులు..పాడైపోయిన వాహనాలు వీటన్నింటి దృష్ట్యా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఖమ్మం ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్(డీటీవో) బీ.శంకర్‌నాయక్ అన్నారు. వైరాలో సీనియర్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్ నాయక్‌ను ఖమ్మం ఇంచార్జ్ డీటీవోగా నియమిస్తూ రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ మూడు రోజుల క్రితం ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా ఆయన మంగళ వారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా ఇంచార్జ్ డీటీవోగా బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ ఇప్పటివరకు సీనియర్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్‌గా ఖమ్మంతో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పని చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం ఉమ్మడి జిల్లాలకు డీటీవోగా ఉన్న కే.హన్మంత్‌రెడ్డి గతేడాది డిసెంబర్ 31న పదవీవిరమణ పొందడంతో ఖాళీ ఆయన స్థానాన్ని భర్తీ చేస్తూ వైరా ఎంవీఐగా విధులు నిర్వహిస్తున్న శంకర్‌నాయక్‌కు తాత్కాలికంగా ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, డ్రైవర్లకు ప్రత్యేక అవగాహనా సదస్సులు..విస్తృత తనిఖీలతో ముందుకెళ్తానన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

చింతకాని, జనవరి 3: రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య తెలిపారు. మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో రైతులకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్న సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులు, టీఆర్ఎస్ నాయకులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను రాజును చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ వారి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, దానిలో భాగంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయటం ద్వారా రైతుల కళ్ళలో అనందాన్ని నింపారన్నారు. అతి తక్కువ సమయంలోనే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారని సీఎం కేసీఆర్ రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కిలారు మనోహర్, చింతకాని సహకార సంఘా అధ్యక్షుడు కోలేటి సూర్యప్రకాష్‌రావు, చెన్నకేశవస్వామి దేవస్థాన చైర్మన్ పొనుగోటి రత్నాకర్, బస్వాపురం గ్రామశాఖాధ్యక్షుడు సోమా నాగేశ్వరరావు, రైతు సమన్వయసమితి మండల కమిటీ సభ్యులు పోల్నీడు కొండలు, మధిర జాగృతి సాంస్కృతిక శాఖాధ్యక్షుడు వరికూటి కొండలు, బుర్రా ముత్తయ్య, చంద్రకాని రాంమూర్తి, ఆవుల కురవి తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు, రైతులు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
10.00, 1.40, 4.15, 7.20, 10.40

INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
9.30, 12.15, 4.30, 7.30, 10.30

PVR పివిఆర్ - బంజారాహిల్స్
10.15, 7.45, 11.00PM

PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
10.00, 1.05, 4.10, 7.15, 10.20

PVR పివిఆర్ -పంజాగుట్ట
10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00

BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
11.30, 1.30, 7.45, 10.45PM

BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
10.00, 4.15, 7.30, 10.30PM

Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
10.30, 1.20, 4.20, 7.20, 10.10

TIVOLI టివోలి - సికింద్రాబాద్
1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
11.00, 1.45,4.45, 7.45, 10.45PM

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
10.30, 4.30, 7.20, 10.20PM

Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి
10.15, 1.50, 4.30, 7.15, 10.45

Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
9.45, 1.10, 3.55, 7.55, 10.15

ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్
11.20, 1.20, 4.10, 7.50, 10.00

Cinetown సినీటౌన్ - మియాపూర్
11.00, 6.00, 9.15PM

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్
11.30, 2.30, 6.30, 9.30 PM

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
10.30, 1.40, 4.20, 7.30, 10.20PM

MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా
10.45, 1.40, 7.35, 10.15PM

ASIAN M CUBE - అత్తాపూర్
10.45, 1.40, 4.20, 7.35, 10.10PM

తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
11.00, 6.00, 9.15 PM

ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
2.15PM, 9.15 PM

ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00


వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి
సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

ఆటో స్టార్టర్లు తొలగిస్తేనే అన్నదాతలకు మేలు..

అవగాహన సదస్సులో ఏఈఓ సాయిశిరీష

ఖమ్మం వ్యవసాయం : వ్యవసాయ పంపుసెట్లకు అమర్చిన ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగిస్తేనే రైతులకు మేలు చేకూరుతుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారిణి సాయిశిరీష అన్నారు. బుధవారం నగర పరిధిలోని రామన్నపేట కాలనీలో రైతులకు ఆటోమెటిక్ స్టార్టర్ల వల్ల కలిగే ఇబ్బందులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏఈఓ శిరీష మాట్లాడుతూ.. తక్షణం రైతులు విద్యుత్ మోటార్లకు అమర్చిన ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించాలని ఆమె సూచించారు. జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందిస్తుందన్నారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను వినియోగించడం వల్ల విద్యుత్ దుర్వినియోగం అవడమే కాకుండా భూగర్భ జలాలు అడుగంటే పోయే ప్రమాదం ఉందన్నారు. ఓవర్‌లోడ్ వల్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోయే అవకాశముందన్నారు. 24 గంటల విద్యుత్ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈసమావేశంలో స్థానిక కార్పొరేటర్ సక్కుబాయి, రైతు సమన్వయ కమిటీ సభ్యులు బంధు సూర్యం, ఉపేందర్, నరేష్, రామ్మూర్తి, కృష్ణయ్యతో పాటు సమీప ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.






నీటి కొలతల యంత్రాలను పరిశీలించిన ప్రత్యేక టీమ్

కూసుమంచి, నమస్తే తెలంగాణ : కృష్ణమ్మ నీటి కొలతలకు సంబంధించిన టెలమెట్రీలను (నీటి కొలత యంత్రాలు) కృష్ణమ్మ ప్రత్యేక టెలమెట్రీ టీమ్ బుధవారం పరిశీలించింది. నీటి కొలతల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెలమెట్రీ యంత్రాలను తనిఖీ చేయాలని కృష్ణా రివర్‌బోర్డు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేయగా, ఆ టీమ్ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల లెక్కింపు ప్రక్రియను పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ మేరకు బుధవారం టెలమెట్రీ టీమ్ సభ్యులు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనాథుడు, డీఈ బాబ్జీ, ఏఈఈ సుకుమార్‌లు మండలంలోని నాయకన్‌గూడెంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువపై ఏర్పాటు చేసిన టెలమెట్రీ మిషన్‌ను పరిశీలించారు. ఇన్‌ఫాల్ వద్ద ఉన్న టెలమెట్రీ పనిచేస్తుందా లేదా..? ఎడమ కాలువలో ఎన్ని క్యూసెక్కుల నీరు పాలేరు జలాశయానికి వస్తున్నాయనే నీటి సామర్థ్యాన్ని లెక్కించి, మిషన్‌ను పరిశీలించారు. అనంతరం పాలేరు జలాశయం సమీపంలోని ఔట్‌పాల్ కాలువ వద్ద ఏర్పాటు చేసిన టెలమెట్రీని పరిశీలించారు. మిషన్ పనిచేస్తున్న తీరును పరిశీలించిన వారు, నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ నీటి విడుదలపై లెక్కింపు కోసం కృష్ణా నీటి ప్రవాహ ప్రాంతంలో ఏర్పాటు చేసిన టెలమెట్రీలను పరిశీలించేందుకు ప్రత్యేక టీమ్‌లను కృష్ణా రివర్‌బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. అందులో భాగంగానే గత కొద్ది రోజులుగా కృష్ణా నీటి సరఫరా నీటి లెక్కింపు సామర్థ్యం కలిగిన టెలమెట్రీని పరిశీలించామని, ఈ నివేధికను ఉన్నతాధికారులకు, కృష్ణా రివర్‌బోర్డుకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌పీ అధికారులు ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈ అక్బర్ పాషా, ఏఈఈలు నరేంద్ర, పవన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాలేరు ఎడమ కాలువ ఔట్‌ఫాల్ వద్ద ఏర్పాటు చేసిన టెలమెట్రీని పరిశీలిస్తున్న అధికారులు

అన్నారుగూడెంను సందర్శించిన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో



బావిని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్‌నాయక్

తల్లాడ, జనవరి 3 : కాలం చెల్లకుండానే కాల్చివేసిన మందులపై డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో ఎల్.భాస్కర్‌నాయక్ బుధవారం అన్నారుగూడెంలో విచారణ చేపట్టారు. అన్నారుగూడెం సబ్‌సెంటర్ పరిధిలోని ఇద్దరు ఏఎన్‌ఎంలు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజలకు ఉపయోగపడే మందులను బావిలో వేసి, మరికొన్నింటిని కాల్చివేసిన సంఘటనపై డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్‌నాయక్ పరిశీలనకు వెళ్లగా ఆ సమయంలో బావిలో వేసిన మందులను పూర్తిగా తొలగించి టాబ్లెట్లు కాల్చివేసిన ప్రాంగణం శుభ్రం వేసి ఉండటంతో స్థానిక ప్రజలు, అధికారులు అవాక్కయ్యారు. స్థానిక ప్రజలను విచారణ చేసిన అనంతరం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్‌నాయక్ విలేకర్లతో మాట్లాడుతూ.. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. నివేధికను జిల్లా వైద్యాధికారికి అందజేస్తామని తెలిపారు. నివేధిక ఇచ్చిన అనంతరం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విచారణలో మండల ఇన్‌చార్జి డాక్టర్ మాధవి, మెడిసిన్ సూపర్‌వైజర్ నాగమణి, సీహెచ్‌వో లాలయ్య పాల్గొన్నారు.

నీలాద్రి బైనీరు బండను సందర్శించిన అటవీశాఖ శిక్షణ అధికారులు



పెనుబల్లి, జనవరి 3 : తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఫారెస్టు సెక్షన్ శిక్షణ అధికారులు నీలాద్రి అటవీప్రాంతంలోని బైనీరు బండను బుధవారం సందర్శించారు. శిక్షణ అధికారులకు భవన్నపాలెం సెక్షన్ అధికారి సురేష్, భరత్‌కుమార్‌లు బైనీరు బండ విశిష్టతను తెలియజేసి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆ ప్రాంగణంలో రాశివనం మొక్కలను నాటారు. క్రీస్తుశకం నాటి బైనీరు బండను సందర్శించడం, ఈ ప్రాంతం యొక్క విశిష్టతను తెలుసుకోవడం తెలంగాణలోని వనరులలో ముఖ్యమైన వాటిల్లో బైనీరు బండకు ప్రాముఖ్యత ఉండటం అదృష్టమని, అలాంటి ప్రాంతాన్ని సందర్శన అవకాశం కల్పించిన అధికారులకు శిక్షణ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

జాగృతి నాయకులకు సావిత్రిబాయిపూలే రాష్ట్ర స్థాయి అవార్డు



కూసుమంచి, నమస్తే తెలంగాణ : మండలంలోని లోక్యతండాకు చెందిన తెలంగాణ జాగృతి నాయకులకు సావిత్రిబాయిపూలే రాష్ట్ర స్థాయి అవార్డు దక్కింది. సావిత్రిబాయిపూలే 187జయంతి ఉత్సవాల సందర్భంగా సావత్రీబాయి పూలే ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డులను ప్రకటించగా, మండలానికి చెందిన తెలంగాణ జాగృతి మండల కన్వీనర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు జర్పుల మోతిలాల్, తెలంగాణ జాగృతి యువతన విభాగం పాలేరు నియోజవకర్గ అధ్యక్షుడు సైదులును నిర్వాహుకులు ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం వరంగల్ జిల్లా హన్మకొండలోని అంబేద్కర్ ఆడిటోరియంలో అవార్డుల ప్రధానం కార్యక్రమాన్ని నిర్వహించగా, మోతిలాల్, సైదులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సావిత్రీబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాయతీ అధ్యక్షులు వేపూరి వెంకటేశ్వరరావు, తెలంగాణ అధ్యక్షులు జంపాల కృష్ణమూర్తిలు పాల్గొని అవార్డు గ్రహితలను మెమోంటో, ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించారు.

ఓడీఎఫ్‌గా రామన్నపాలెం

ప్రకటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



మాట్లాడుతున్న ఎంపీపీ మోటపోతుల జగన్నాధం

వేంసూరు, జనవరి 3 : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా మండలంలో స్వచ్ఛ తెలంగాణ దిశగా అడుగులు వేసే క్రమంలో భాగంగా రామన్నపాలెం పంచాయతీని ఓడీఎఫ్‌గా ప్రకటించుకోవడం అభినందనీయమని ఎంపీపీ మోటపోతుల జగన్నాధం, జడ్పీటీసీ గుగులోత్ భాషానాయక్‌లు అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బంగారు తెలంగాణ సాధనలో భాగంగా స్వచ్ఛ తెలంగాణ సాధించాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమని, ఆయన ఆశయానికి అనుగుణంగా మండలంలోని సర్పంచ్‌లు, అధికారులు, నిరంతర కృషి, చిత్తశుద్ధితో మండలంలోని ఈ గ్రామాన్ని ముందుగా ఓడీఎఫ్‌గా మార్చుకోవడం సంతోషకరమన్నారు. గ్రామంలో 114 మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తి చేసుకుని ఓడీఎఫ్‌గా రామన్నపాలెంను ప్రకటించడం జరిగిందన్నారు.

పేకాట, కోడిపందేల రహిత మండలంగా మార్చేందుకు సహకరించాలి : ఎస్‌ఐ పీ.వెంకన్న

ముఖ్యమంత్రి కేసీఆర్ స్వచ్ఛ తెలంగాణ వైపు అడుగులు వేయాలని ప్రకటించిన నేపథ్యంలో బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ఏ విధంగా సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేసి లక్ష్యం వైపు వెళ్తున్నారో అదేవిధంగా మండలంలోని 19 గ్రామపంచాయతీల్లో పేకాట, జూదం, కోడిపందెలు జరగకుండా సహకరించి మండలాన్ని పేకాట, కోడిపందెల రహిత మండలంగా ప్రకటించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని వారిని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కపల్లి నాగమణి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వెల్ది జగన్మోహన్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మందపాటి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ బల్లం నాగేశ్వరరావు, టీఆర్‌ఎస్ నాయకులు గాదె శ్రీనివాసరావు, కుక్కపల్లి సత్యనారాయణ, ఎంపీడీవో బీ.గోవిందరావు, తహసీల్దార్ ఎన్‌టీ.ప్రకాశ్, ఈవోఆర్డీ బీ.అశోక్, ఏపీవో సూరయ్య, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు రజనీప్రియ, ఉషారాణి, సంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం 'మిషన్ భగీరథ'



జీళ్ల చెరువులో ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న సురేందర్‌రెడ్డి

99 నియోజకవర్గాల్లో 26 సెగ్మెంట్లలో ప్రాజెక్టుల నిర్మాణం

మిషన్‌భగీరథ ఇంజనీర్ ఇన్‌చీఫ్ సురేందర్‌రెడ్డి

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'మిషన్ భగీరథ' పథకం యావత్తు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు భగీరథ పథకం అమలుపై దృష్టి సారిస్తున్నారని భగీరథ ఇంజనీర్ ఇన్‌చీఫ్(ఈఎన్‌సీ) సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాలేరులో భగీరథ ప్రాజెక్టు ఇన్‌టేక్‌వెల్, జీళ్ళచెరువులోని నిర్మాణం చేసిన ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జీళ్ళచెరువులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీటి సమస్యకు శాశ్వతంగా ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఉద్ధేశ్యంతో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో భగీరథ పథకాన్ని రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాలోని మొత్తం 26 సెగ్మెట్లలో భగీరథ ప్రాజెక్టులను నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అందుకు గాను ప్రభుత్వం రూ.43,791 కోట్లు మంజూరు చేసిందన్నారు. మొత్తం 19 ఇనటేక్‌వెల్స్‌ను నిర్మాణం చేస్తున్నామని, 3344 ఎంఎల్‌డీ సామర్థ్యంతో 50 ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మాణం చేశామన్నారు. అలాగే 1386 పంప్‌హౌజ్, జీఎల్‌బీఆర్, వోహెచ్‌బీఆర్ ట్యాంకులను నిర్మాణం చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 92,798 కిలోమీటర్ల పైప్‌లైన్లు నిర్మాణం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో 18,515 వోహెచ్‌ఎస్‌ఆర్‌స్ ట్యాంకులను నిర్మాణం చేశామన్నారు. అలాగే 235 మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టు రన్నింగ్ కోసం1165 (344758హెచ్‌పీ) పంప్ మోటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం కృష్ణా, గోదావరి బేషన్ల నుంచి సుమారు 59.94 టీఎంసీల నీటిని వినియోగిస్తూ, మొత్తం 99 నియోజకవర్గాలు, 24,225 గ్రామాలలోని 2.72 కోట్ల జనాభకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రాజెక్టును నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.

సక్సెస్ దిశగా మిషన్ భగీరథ

మిషన్ భగీరథ పథకం రాష్ట్రంలో సక్సెస్ దిశగా సాగుతుందని ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలో 26 సెగ్మెంట్లలో వేగవంతంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు అత్యంత వేగవంతంగా పనులు జరిగిన సెగ్మెంట్‌లలో పాలేరు, వైరా ముందున్నాయన్నారు. ఇప్పటికే పాలేరు, వైరా సెగ్మెంట్లలో ట్రయల్‌రన్ వేయగా సూపర్ సక్సెస్ అయ్యాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సెగ్మెంట్లలో ట్రయల్‌రన్ వేయడం జరుగుతుందన్నారు. ఉగాది నుంచి అన్ని జిల్లాలో భగీరథను ప్రారంభించి, 65.30లక్షల మందికి ప్రతీ ఒక్కరికి 100 లీటర్ల చొప్పున తాగునీటిని అందిస్తున్నామన్నారు. పాలేరు సెగ్మెంట్ పరిధిలో మూడు నియోజకవర్గాలలోని 7 మండలాలు, ఖమ్మం నగరపాలకంలో మొత్తం 196 గ్రామాలకు తాగునీటిని అందించేందుకు ప్రాజెక్టును నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అలాగే వైరా సెగ్మెంట్‌లో సుమారు 8లక్షల మంది జనాభాకు తాగునీటిని అందించేందుకు రూ.730 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టును నిర్మాణం చేయడం జరిగిందన్నారు.

10 ఏళ్ల వరకు గుత్తేదారునిదే బాధ్యత

మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఎక్కడా రాజీ పడలేదని ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం టెండర్ దాఖలు సమయంలోనే 10ఏళ్లు ప్రాజెక్టు బాధ్యత అప్పగిస్తూ పూర్తి స్థాయి అగ్రిమెంట్ తీసుకోవడం జరిగిందన్నారు. 10ఏళ్ల పాటు ప్రాజెక్టుకు ఏ చిన్న ఇబ్బంది జరిగిన కాంట్రాక్టర్ బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈ విజయ్‌పాల్ రెడ్డి, ఎస్‌ఈ శ్రీనివాస్‌రావు, ఈఈలు శ్యాంరావ్, మాణిక్యాలరావు, జేఈఈలు మురళి, మురళీ కృష్ణ, డీఈ పుష్పలత, ఎన్‌సీసీ కనస్ట్రెక్షన్ నుంచి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ట్రీట్మెంట్ ప్లాంట్ పరిశీలన

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ప్రాజెక్టులను ఆ పథక ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) సురేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన ఇన్‌టెక్‌వెల్ గత రెండు రోజుల క్రితం ట్రయల్‌రన్ వేయగా, సూపర్ సక్సెస్ కావడంతో విషయం తెలుసుకున్న ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. మోటర్లు రన్ అవుతున్న పరిస్థితి, నీటి విడుదల, పాలేరు జలాశయంలోని నీటి సామర్థ్యం తదితర అంశాలను ఎస్‌ఈ శ్రీనివాస్‌రావు వివరించారు. అనంతరం జీళ్లచెరువులో నిర్మాణం చేసిన ట్రీట్మెంట్ ప్లాంట్‌కు నీళ్లు చేరగా, ఆ నీటి విడుదలను ఆయన పరిశీలించారు. అక్కడ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సీఈ విజయ్‌పాల్‌రెడ్డి, ఎస్‌ఈ శ్రీనివాస్‌రావు, ఈఈలు శ్యామ్‌రావ్, మాణిక్యాలరావు, జేఈఈలు మురళి, మురళీకృష్ణ, డీఈ పుష్పలత, ఎన్‌సీసీ కనస్ట్రక్షన్ నుంచి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జ్ఞాన దినోత్సవంగా సావిత్రీబాయి పూలే జయంతి

అవిభాజ్య ఖమ్మం జిల్లా గురుకులాల సమన్వయ అధికారి పుల్లయ్య

ఖమ్మం సిటీ, జనవరి3 : మహిళల విద్యాభివృద్ధికి పునాదులు వేసి జ్ఞాన సమాజం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో కులవివక్షత, మహిళా వివక్షతపై ఉద్యమం నడిపిన వీరవనతి సావిత్రీబాయి పూలే పుట్టిన రోజును జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవాలని అవిభాజ్య ఖమ్మం జిల్లా గురుకులాల సమన్వయ అధికారి పుల్లయ్య, డీసీవో శారద అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే 187 వ జయంతి సందర్భంగా స్వేరోస్ ఆధ్వర్యంలో రోడ్డు, భవనాలు అతిథిగృహం ఎదురుగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ.. భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే అన్నారు. ఆమె యువతుల చదువు కోసం ఎన్నో పాఠశాలలను నెలకొల్పారన్నారు. స్త్రీ విముక్తి, మహిళా కార్మికులు, బాలికా విద్య కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ గురుకులాల కార్యదర్శి, స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బాలికల విద్య కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. స్వేరోస్ తెలంగాణ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి శీలం మమత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్వేరోస్ అధ్యక్షుడు బండ్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముత్తిలింగం, స్వేరోస్ రాష్ట్ర మాజీ నాయకులు శీలం ప్రసాదరావు, కోశాధికారి దశరథ్, జిల్లా కమిటీ, సీఆర్‌ఓ చిరంజీవి చిన్నారులకు విద్యాభ్యాసం, కళాకారులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మహాత్మజ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి నర్సింహరావు, పాలకుర్తి భాస్కర్, గుజ్జుకృష్ణ, జగన్, యాతాకుల కోటి, మహిళా అధ్యక్షురాలు వీరమ్మ, లక్ష్మీప్రసన్న, జిల్లపల్లి ముత్యం, మారగాని లావణ్య, రాయబారపు ఉమ, కృష్ణవేణి, శివలక్ష్మి, మమత, తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..



స్వేరోస్ ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభిస్తున్న ఆర్‌వోసీ పుల్లయ్య

ఖమ్మం సిటీ: సావిత్రీబాయి పూలే పుట్టిన రోజు సందర్భంగా బుధవారం రాత్రి స్వేరోస్ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి శీలం మమత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆర్‌అండ్‌బీ వసతి గృహం నుంచి ప్రారంభమైన ర్యాలీ మయూరిసెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు దర్గయ్య, మహిళ అధికార ప్రతినిధి మమత మాట్లాడారు. ఆధిపత్య వర్గాలను దిక్కరించి భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలను ప్రారంభించిన మహోన్నత వ్యక్తి సావిత్రీబాయి అని కొనియాడారు. 18 ఏళ్ల వయస్సులోనే భారతదేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అని, తన భర్త మహాత్మ పూలేతో కలిసి సత్యశోధక్ సమాజ్‌ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర మాజీ నాయకులు శీలం ప్రసాద్, స్వేరోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, ముత్తిలింగం, సీఆర్‌ఓ చిరంజీవి, దశరథ్, మణి, వీరమ్మ, లక్ష్మి, ప్రసన్న, కృష్ణవేణి, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బార్‌కు బెంచ్ సహకరిస్తుంది..

జిల్లా జడ్జీ ఎం లక్ష్మణ్



కేక్ కట్ చేస్తున్న జిల్లా జడ్జీ ఎం లక్ష్మణ్

ఖమ్మం లీగల్: సమస్యల పరిష్కారానికి బార్‌కు బెంచ్ సహకరిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం లక్ష్మణ్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేసిన న్యూఇయర్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జీ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి జ్యుడీషియల్ అధికారిగా బార్ అసోసియేషన్‌కు సహకరిస్తానని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీనియర్ న్యాయవాదులతో చిట్‌చాట్ ద్వారా తాను కూడాసమస్యలను తెలుసునే ప్రయత్నం చేస్తానన్నారు. ఎన్నో ఏళ్లుగా న్యాయవాదులంతా ఎదురు చూస్తున్న క్యాంటీన్ నిర్మాణం కోసం నిధుల విడుదల విషయంలో సహకరిస్తానని పేర్కొన్నారు. మరోవైపు బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు న్యాయవాద సొసైటీ ష్యూరిటీ బాండ్లను తప్పకుండా అనుమతిస్తామని ప్రకటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెమ్మసాని పట్టాభి మాట్లాడుతూ.. పది రోజుల్లో క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎన్ ప్రేమలత, బీ జ్ఞానేశ్వర్‌రావు, ఎం వెంకటరమణ, కే వినోద్‌కుమార్, అపర్ణాదేవి, లలితకుమారి, గీతారాణి, ఎస్‌కే రెహానా, రుబీనా ఫాతిమా, సౌమ్యావార్ధా, ఉషారాణి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుధీర్‌సింగ్, కార్యదర్శి ఎస్‌కే జానీమియా, గద్దల దిలీప్, కొల్లి సత్యనారాయణ, గోగుల బ్రహ్మయ్య, బిచ్చాల తిరుమల్ రావు, కర్లపూడి శ్రీనివాస్‌రావు, కొండపల్లి జగన్మోహన్‌రావు, మామిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

జాగృతి కరుణకు సావిత్రీబాయి అవార్డు..

ఖమ్మం కల్చరల్, జనవరి3 : సావిత్రీబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి ఖమ్మం మహిళా కన్వీనర్ గట్టు కరుణకు అవార్డు అందజేశారు. మహిళా సాధికారత, వారి అభివృద్ధికి కృషి చేస్తున్న కరుణకు సావిత్రి బాయిపూలే అవార్డును వరంగల్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆసంస్థ సభ్యులు బుధవారం అందజేశారు. హన్మకొండ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, పూలే సంస్థ సభ్యులు కరుణకు అవార్డుతో పాటు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

ఖమ్మం క్రైం, జనవరి 3:మహిళలు, విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని షీ టీమ్ ఇన్‌చార్జ్ సీఐ అంజలి అన్నారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌లో ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఖమ్మంకు చెందిన యువతి పట్ల ఇద్దరు యువకులు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని షీటీమ్‌కు ఫిర్యాదు చేయగా, షీ టీమ్ బృందం సదరు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారి వివరాలు తెలుసుకొనగా, వారు దొంతగాని వినోద్ (17), కిరణ్ (17) జీళ్లచెర్వు గ్రామానికి చెందిన వారు గుర్తించారు. సదరు యువకులు మైనర్లు కావడంతో షీటీమ్ ఇన్‌చార్జ్ అంజలి వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఖమ్మంలో దహించు అగ్ని స్వస్థత మహాసభలు



ఖమ్మం కల్చరల్: భారతదేశం శాంతి సమాధానాలతో వర్ధిల్లాలని ప్రసంగీకులు డాక్టర్ థామస్ అన్నారు. గెత్సేమనే మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించిన దహించు అగ్ని స్వస్థత వాగ్దాన మహాసభలో ఆయన ప్రసంగించారు. యేసయ్య కరుణతో భారతదేశం, ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. విశ్వాసులంతా చిత్తశుద్ధితో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ లోక హితం కోసం తోడ్పడాలన్నారు. మహాసభకు కన్వీనర్ పాస్టర్ డీ.యిర్మియా అధ్యక్షత వహించగా, పాస్టర్ రాజేష్, ఏసుమణి, మేడా విజయ్‌కుమార్, పౌలు, ఆశీర్వాదం, రవికుమార్, జోషప్, థామస్, దానియేలు, తిమోతి, జీవరత్నం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు



మయూరిసెంటర్, జనవరి3 : అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన బుధవారం నగరంలో చోటుచేసుకుంది. సామాజిక సంఘ సేవకుడు, అన్నం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గత కొంత కాలంగా జిల్లా కేంద్ర ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో గల ఐసోలేషన్ వార్డులో చికిత్స పొందుతూ నలుగురు ఇటీవల మృతి చెందగా బుధవారం వైద్యశాల సిబ్బంది, అవుట్ పోస్టు పోలీసుల సమాచారంతో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నం సేవా సభ్యులు రాంబాబు, ముస్తఫా, చారి, వీరభద్రం, రామారావు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి


మాట్లాడుతున్న హెచ్ఎం పిట్టల లక్ష్మీనారాయణ


అవార్డును అందిస్తున్న ఎమ్మెల్యే దాస్యం విజయ్‌భాస్కర్

కూసుమంచి, నమస్తే తెలంగాణ : దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ప్రజలన చైతన్యం కలిగించిన ఏకైక మహిళ సావిత్రీబాయి పూలే అని ఎంఈవో వెంకటరామాచారి అన్నారు. బుధవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంఈవో వెంకటరామాచారి మాట్లాడుతూ.. బాలికలందరూ ధృడసంకల్పంతో లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిలు ఎం.నర్సయ్య, పి.రాజాకుమారి, మండల కమిటీ అధ్యక్షులు సీహెచ్.లక్ష్మినారాయణ, కేజీబీవీ స్పెసల్ ఆఫీసర్ ఎస్.అజితకుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఉన్న పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పిట్టల లక్ష్మినారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో విజయశ్రీ, కృష్ణవేణి, అనిత, సౌభాగ్యం, రాణి, రత్నకుమారి, సుజాత, రమాదేవ, విజయనిర్మల పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ, గర్ల్స్ స్టూడెంట్స్ కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం జల్లా అధ్యక్షులు బండి రమేష్, ఐద్వా జిల్లా నాయకులు గట్టు రమాదేవి, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బారీ మల్సూర్, జిల్లా ఉపాధ్యాక్షులు భాగం హేమంత్, మండల కన్వీనర్ సునిత, తాళ్లూరి వెంకటేశ్వర్లు, తుడుం మహేష్, బొల్లం రవి, తుడుం ప్రవీణ్, ప్రశాంత్, జాన్సీ, భవ్య, ప్రీతి,వినీష, రజియ, నాగలక్ష్మి పాల్గొన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.ఉపేంద్ర, జిల్లా కార్యదర్శి సిహెచ్.నాగేశ్వరరావు, బుర్ర ఉపేందర్, బాలరాజు, ఎం.నాగరాజు, విజయ్, లక్ష్మణ్, బి.కోటేష్ పాల్గొన్నారు.

పలువురు ఉపాధ్యాయులకు అవార్డులు..

నేలకొండపల్లి, జనవరి 3 : సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులకు మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వరంగల్‌లోని అంబేద్కర్ భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దాస్యం విజయ్‌భాస్కర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. అవార్డులు తీసుకున్న వారిలో అప్పలనరసింహాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జూకూరి జానకిరాములు, పైనంపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం పీవీఎన్‌కే మోహన్, బోదులబండ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం టి.రత్నకుమార్, చెరువుమాధారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు జాలా హరితలు ఉన్నారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పురుషోత్తమరావు, సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

ముదిగొండ : సంఘ సంస్కర్త సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు బుధవారం ముదిగొండలో ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ నిర్వాహకులు దేవపంగు వెంకటేశ్వర్లు సావిత్రీబాయీపూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా సమాజానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నర్సింహా, శ్రీనివాసరావు, రాంబాబు పాల్గొన్నారు.

జక్కేపల్లి ఎంపీటీసీ బరిలో 'ఆ నలుగురు'


నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 3 : కాంగ్రెస్ అభ్యర్థికి.. పార్టీ నాయకులకు రెండుగంటల పాటు చెమటలు పట్టాయి.. అభ్యర్థి తండ్రి, భర్త పేరు విషయంలో స్పష్టత లేక పోవడంతో మీమాంసంలో పడిపోయిన అధికారులు నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో తర్జనభర్జన జరిగింది. దీంతో సుమారు రెండుగంటల పాటు కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన మొదలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే మండలంలోని జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్, సహాయ అధికారి ఎంపీడీవో విద్యాచందన, ఈవోఆర్డీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జీ.కృష్ణాలు నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పరిశీలన కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ పార్టీ నాయకులు హాజరయ్యారు. వారందరి సమక్షంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ధన్‌రాజ్ ప్రారంభించారు. కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గంగబండతండాకు చెందిన బోడ ఉపేంద్రమ్మ నామినేషన్‌పై టీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. అభ్యర్థి బోడ ఉపేంద్రమ్మ భర్త మోతిలాల్ కాగా, ఓటర్‌లిస్టులో మంగ్త్యాగా ఉందని అందుకు నామినేషన్ పరిశీలించాలని ఆర్‌వో ధన్‌రాజ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్‌వో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ పత్రంలో భర్త మోతీలాల్, తండ్రి మంగ్యా పేరు ఉండటంతో రిటర్నింగ్ అధికారి, సహాయ అధికారులు ఆమె ఒరిజినల్ ఓటర్ గుర్తింపుకార్డు, ఆధార్‌కార్డులను పరిశీలించారు. దీంతో స్పష్టత రాకపోవడంతో తహసీల్దార్ జి.కృష్ణ ఇటీవల ఆన్‌లైన్ చేసిన ఓటర్‌గుర్తింపుకార్డుపై ఉన్న పేరును పరిశీలించారు. దీంతో ఆ గుర్తింపుకార్డులో భర్త మోతిలాల్ అని తెలడంతో నామినేషన్‌ను ధ్రువీకరిస్తున్నట్లు ప్రకటించారు.

ఐదు నామినేషన్లు తిరస్కరణ.. బరిలో ఆ నలుగురు

జక్కేపల్లి ఎంపీటీసీ ఉపఎన్నికకు మొత్తం 4గురు అభ్యర్థులు 9 నామినేషన్లను దాఖలుచేయగా, ఆ నలుగురు నామినేషన్లను ధ్రువీకరించగా, మరో 5 నామినేషన్లను తిరస్కరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించిన రిటర్నింగ్ అధికారి ధన్‌రాజ్ నలుగురు అభ్యర్థులు రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేయగా, ఒక్కొక్క నామినేషన్ ధ్రువీకరించి, మిగిలిన 5 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు ఆ నలుగురు బరిలో ఉన్నట్లు ధృవీకరిస్తూ ప్రకటించారు.

కేజీబీవీ విద్యార్థికి ఆర్థిక సహాయం

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 3 : మండలంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న ఖమ్మం పట్టణానికి చెందిన ఉయ్యాల శ్రీనివాస్, భద్రమ్మ కుమార్తె సింధు వైద్య ఖర్చుల నిమిత్తం కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బుధవారం వితరణ చేశారు. ఈ మేరకు విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ ఎస్.అజితకుమారి ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. సింధుకు మెదడులో ఏర్పడిన కురుపు, పగిలే పరిస్థితిలో ఉంది. అది పగిలితే సింధు చనిపోయే ప్రమాదం ఉండగా, సర్జరీ ద్వారా సేవ్ చేసే అవకాశం ఉంది. ఆ విషయం తెలుసుకున్న పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు విరాళాలు సేకరించి వైద్యఖర్చులు నిమిత్తం సింధు కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎస్ బాధ్యులు బాబు, కె.వీరయ్య, టీచర్లు, బి.విజయ, టి.రాజకుమారి, ఎం.ఉషా, నాగమణి, సావిత్రి, కృష్ణవేణి పాల్గొన్నారు.


వితరణ చేస్తున్న ఉపాధ్యాయులు

పరులకు సేవ చేయడం అలవర్చుకోవాలి

ఏసీపీ నరేష్‌రెడ్డి

కూసుమంచి, నమస్తే తెలంగాణ, జనవరి 3 : పరులకు సేవ చేయడం ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని, తద్వారా ఆత్మ సంతృప్తి లభిస్తుందని ఖమ్మం రూరల్ ఏసీపీ నరేష్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును ఏసీపీ నరేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూసుమంచి నేస్తం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ రఘు, విద్యావలంటీర్ అఖీమ్‌పాషా, ప్రధానోపాధ్యాయులు పిట్టల లక్ష్మినారాయణ, టీఆర్ఎస్ నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు, ఆసీఫ్‌పాషా, బారీ వీరభద్రం, గుండా దామోదర్‌రెడ్డి, సొసైటీ ఇన్‌చార్జ్ మాదాసు ఉపేందర్, గౌరవ అధ్యక్షులు కనకం మైసయ్య, అధ్యక్షులు చిలకల నాగార్జున్, కార్యదర్శి వెంకటేశం మాస్టార్, సభ్యులు కొలికపొంగు సతీష్, నలగాటి సురేష్, బాబు, కొండ విజయ్, జ్యోతుల శివ, సురేష్, శివ పాల్గొన్నారు.


పారంభిస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మంరూరల్ : తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డెయిరీను మండల విద్యాధికారి టి.శేషగిరి ఆవిష్కరించారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎంఈవో ఈ సందర్భంగా మాట్లాడారు. నూతన ఉత్సహంతో ఉపాధ్యాయులు విద్యాబోధన సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.నాగిరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు జే.పాండియా, వి.మహేష్, జిల్లా కౌన్సిలర్ వీరబాబు, నాయకులు ఉషారాని, జగదీష్, ముకుందరావు, నాగలక్ష్మి పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తుల పంపిణీ


విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సైదులు

నేలకొండపల్లి, జనవరి 3 : మండల కేంద్రంలోని బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు తహసీల్దార్ దొడ్డారపు సైదులు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులకు రూ.23 వేల రూపాయల విలువైన దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగవేటి నాగేశ్వరరావు, ఎన్‌సీఎల్‌పీ ఫీల్డ్ అధికారి భరత్‌కుమార్, వార్డుసభ్యులు రాంబాబు, హెచ్ఎం పెడవల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, విజయకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగా మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతోంది


యోగాసనాలు చేసి చూపిస్తున్న అధ్యాపకుడు వెంకటేశ్వర్లు

నేలకొండపల్లి, జనవరి 3 : యోగాసనాలు చేయడం వల్ల మనిషికి మానసికంగాను, శారీరకంగాను ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగపడుతుందని డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు, యోగా శిక్షకులు వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని రాజేశ్వరపురంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో గురువారం ఆయన యోగాసనాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ వడ్లమూడి యేసు ప్రారంభించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యానారాయణశాస్త్రి, పాఠశాల హెచ్ఎం స్వర్ణలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆమోస్, అధ్యాపకులు భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించిన వారికే మంచి గుర్తింపు


మదును అభినందిస్తున్న గ్రామస్తులు

తిరుమలాయపాలెం, జనవరి 3 : ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ప్రజల్లో ఎప్పటికీ మంచి గుర్తింపు ఉంటుందని ఎంఈవో ఇటికాల సత్యనారాయణ తెలిపారు. మండలంలోని కాకరవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోత్కూరి మదు ఖమ్మం రోటరినగర్ హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కాకరవాయి హైస్కూల్లో బుధవారం హెచ్ఎం మధుకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఎంఈవో సత్యనారాయణ ముఖ్యతిధిగా పాల్గొని మాట్లాడారు. కాకరవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో విద్యాభివృద్ధికి మధు విశేషంగా కృషిచేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఎంఈవో శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చేర్మేన్ యల్లయ్య, మాజీ ఎస్ఎంసీ చేర్మేన్ మోరపాక నాగయ్య, టీఆర్ఎస్ నాయకులు కట్కూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అట్టహాసంగా తెలంగాణ టీ-20 క్రికెట్ లీగ్ ప్రారంభం

విజేతలుగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జట్లు



రెండవ మ్యాచ్ విజేతగా నిలిచిన ఖమ్మం జిల్లా జట్టు

కొత్తగూడెం స్పోర్ట్స్ జనవరి 3: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న జి.వెంకట్‌స్వామి మెమోరియల్ తెలంగాణ టీ-20 లీగ్‌లో భాగంగా బుధవారం స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత భద్రాద్రి కొత్తగూడెం - సూర్యాపేట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు టాస్ వేసి ప్రారంభించారు. టాస్ గెలిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు బ్యాటింగ్‌ను ఎంచుకొని నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. సత్య-52 పరుగులు, నందురెడ్డి-40 పరుగులు, సాయికుమార్-33, డేవీడ్ 28 పరుగులు చేశారు. సూర్యాపేటకు చెందిన బి.శివుడు 28 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశాయి. ఉపేందర్‌రెడ్డి 46 పరుగులకు రెండు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన సూర్యాపేట జట్టు నిర్ణీత ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 94 పరుగులు చేసింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా జట్టు నుంచి సాయివంశి 20 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. నందురెడ్డి 13పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశాడు. వంద పరుగుల తేడాతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం ప్రారంభమైన రెండవ మ్యాచ్ ఖమ్మం జిల్లా - మహబూబాబాద్ జిల్లాల మధ్య జరగ్గా ఖమ్మం జట్టు టాస్ గెలిచి నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 195 పరుగులు చేసింది. శ్రీనివాస్-56 పరుగులు, రవి-58, అభిలాష్ -30 పరుగులు తీశారు. మహబూబాబాద్ జట్టులో బౌలర్లు శ్రీధర్‌రెడ్డి 35 పరుగులకు నాలుగు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన మహబూబాబాద్ జట్టు 113 పరుగులకు ఆలౌట్ అయింది. ఖమ్మం జట్టు బౌలర్ జావీద్ 19 పరుగులకు ఐదు వికెట్లు తీయగా అభిలాష్ ఐదు పరుగులకు రెండు వికెట్లు తీశాడు. 82 పరుగుల తేడాతో ఖమ్మం జట్టు విజయం సాధించింది.

నేటిమ్యాచ్‌ల వివరాలు... : గురువారం ఉదయం 9 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్ జిల్లాల మధ్య, మధ్యాహ్నం 12.30 గంటలకు ఖమ్మం - సూర్యాపేట జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. అంపైర్లుగా హెచ్‌సీఏ నుంచి వచ్చిన శేషాపంపు, మేసిమాలిక్, స్కోరర్‌గా సన్నీలు వ్యవహరించారు.

ఉచిత శిక్షణ తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, జనవరి 3 : జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న నిరుద్యోగ దివ్యాంగుల నుంచి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రాయపూడి వరలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీ, ఇతర విద్యార్హతలు కలిగిన వికలాంగులు సత్వరం దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఉచిత దరఖాస్తు ఫారాల కోసం www.tvcc.telangana.gov.in లో సంప్రదించవచ్చునన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోపు నగరంలోని వీడియోస్ కాలనీలో ఉన్న జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు.

7న స్వరరాగ సుధ సంగీత విభావరి

ఖమ్మం కల్చరల్ : స్వరరాగ సుధ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న సాయంత్రం 5 గంటల నుంచి నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సంగీత విభావరి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదిరాజు పురుషోత్తమరావు, మేకల ఇశ్రాయేలు, గార్లపాటి కామేశ్వరరావులు తెలిపారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఈ విభావరి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీ కొల్లు సురేష్‌కుమార్, సినీ నిర్మాత పత్రా ప్రేమ్‌కుమార్, పలువురు కార్పొరేటర్లు హాజరవుతారని, కళాకారులు దూపగుంట్ల సుబ్బారావు, ఎం.గిరిజలకు సత్కారముంటుందని పేర్కొన్నారు.

11 నుంచి కళా పరిషత్ సంక్రాంతి సందడి

ఖమ్మం కల్చరల్ :తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీలలో ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో సంక్రాంతి సందడి సంబురాలు నిర్వహించనున్నట్లు కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, కవి సమ్మేళనం, సంక్రాంతి ముగ్గుల పోటీలలో ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఎటువంటి ఎంట్రీ ఫీజలు లేవని, విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయబడతాయని తెలిపారు. సంబురాల్లో భాగంగా తన స్వీయ దర్శకత్వంలో వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టే 'బంగారు తెలంగాణ బస్సు' నాటికను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9440509770కు సంప్రదించాలని సూచించారు.


పేద మైనార్టీ పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

ఖమ్మం కమాన్‌బజార్ : హైదరాబాద్ జకాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో 120ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ రెసిడెన్షియల్ కళాశాలలో మైనార్టీ వి ద్యార్థులకు(బాలురు కోసం) అత్యుత్తమ కార్పొరేట్ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో, హాస్టల్ వసతులతో కూడిన విద్యను అందిస్తున్నారని హైదరాబాద్ జకాత్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ఇన్‌చార్జ్ అబ్దుల్ మలిక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో పేద మైనార్టీ 10వ తరగతి విద్యార్థులకు ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 28న ఖమ్మంలోని ఆక్స్‌ఫోర్డ్ హైస్కూల్‌లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిద్దార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీన సత్తుపల్లిలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో కూడా ప్రతిభ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రతిభ పరీక్షలో మంచి మార్కులు వచ్చిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిభ పరీక్షకు గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులు ఉంటాయన్నారు. ఈ పరీక్షకు హాజరవ్వాలనుకునే విద్యార్థులు ఈ నెల 22వ తేదీలోపు తమ వివరాలను తెలియజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9866556876 (ఖమ్మం), 9848612585 (కొత్తగూడెం) నెంబర్లలో సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

20 నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడలు

ఖమ్మం సిటీ, జనవరి 3 : ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సహకార పరపతి, పొదుపు సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జనవరి 20, 21, 22 తేదీల్లో ప్రభుత్వ శాఖల ఉద్యోగులందరికీ క్రీడా పోటీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం టీఎన్‌జీవో ఫంక్షన్ హాల్‌లో సంఘం సమావేశం జరిగింది. దీనిలో సంఘాలు, డిపార్ట్‌మెంట్లతో సంబంధం లేకుండా క్రీడా పోటీలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఇందు కోసం కలెక్టర్ అనుమతి కోరనున్నట్లు చెప్పారు. అలాగే సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ మొదలైనదని దీనిని వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు పీ రామయ్య, కార్యదర్శి జీ బాలకృష్ణ, కేంద్ర సంఘం కార్యదర్శి బీ వెంకటేశ్వరరావు, జిల్లా రెవెన్యూ ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, టీఎన్‌జీవో కోశాధికారి గోపాల్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబాబు, టీఎన్‌జీవో నగర అధ్యక్ష, కార్యదర్శులు జీ శ్రీనివాసరావు, శ్రీధర్, సీడీపీఓ ఉషారాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, రూరల్ యూనిట్ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి గురుమూర్తి, జయపాల్, వల్లోజు శ్రీను, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా రామారావు



ఖమ్మం ఎడ్యుకేషన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో ఇల్లెందు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రామలింగేశ్వరరావును నిర్వాహక కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పి శంకర్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. వీరిని సంఘం భాధ్యులు ఎం సతీష్, కె విజయలక్ష్మి, రాంబాబు, నీరజ, నాగేశ్వరరావు అభినందించారు.

విద్యార్థులు కరాటే బెల్టుల ప్రదానం

ఖమ్మం స్పోర్ట్స్ జనవరి 3 : నరేష్ కరాటేస్కూల్ విద్యార్థులకు బుధవారం కరాటే బెల్టులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కరాటేస్కూల్ నిర్వాహకులు ఎర్రా నరేష్, సైదులు, ఏసు, కార్పొరేటర్ పాలడుగు పాపారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నైపుణ్యం ప్రదర్శిస్తోన్న క్రీడాకారులను అభినందించారు.



విద్యార్థులకు బెల్టు ప్రధానం చేస్తోన్న నిర్వహకులు

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం :ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

బ్రాడ్‌బ్యాండ్ విస్తరణకు చర్యలు తీసుకుంటున్నారా..?

పార్లమెంట్‌లో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం నమస్తేతెలంగాణ, జనవరి 3 : దేశంలో బ్రాడ్‌బ్యాండ్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు ఏమైనా ప్రతిపాదనలు పంపించిందా..? అని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్లమెంట్‌లో లిఖితపూర్వక ప్రశ్నను అడిగారు. అందుకు సంబంధిత శాఖ మంత్రి మనోజ్‌సిన్హా సమాధానమిస్తూ దేశ ప్రయోజనాల కోసం బ్రాడ్‌బ్యాండ్ విస్తరించాలనే ప్రతిపాదన తమ వద్ద లేదని స్పష్టంచేశారు. భారత్‌టెల్, ఆప్టికల్ ఫైబర్ కనెక్టివిటీతో లక్ష గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలను విస్తృతపరిచేందుకు పనులు కొనసాగుతున్నాయన్నారు. దాంతో పాటు ప్రైవేటురంగ సంస్థల ద్వారా ఇంటర్నెట్ సేవలను విస్తృతంగా అమలు చేసేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయన్నారు. ఇక కేంద్రరంగ సంస్థలతో పాటు, భూగర్భ, వైమానికదళ, రేడియోతో పాటు ఉపగ్రహ మీడియా ద్వారా కనెక్టివిటీ అందుబాటులో ఉందన్నారు. టెలికం కమిషన్ ఆధ్వర్యంలో 29-9-2017న జరిగిన సమావేశంలో భారత్‌టెల్ ప్రాజెక్టు ఫేజ్-2ను అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్రంలో పలు మోడళ్లను ఆమోదించినట్లు పేర్కొన్నారు. 6647 గ్రామ పంచాయతీల్లో రూ. 1243.23 కోట్ల అంచనా వ్యయంతో డిజిటలైజేషన్ పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.

రైట్ ఛాయిస్ కిరణ్‌ను
ప్రశంసించిన సీఎం కేసీఆర్

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 3 : నగరంలోని పోటీపరీక్షల శిక్షణా కేంద్రం రైట్ ఛాయిస్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిశారు. రైట్ ఛాయిస్ ద్వారా గ్రామీణప్రాంత విద్యార్థులకు ఉత్తమంగా పోటీ పరీక్షల శిక్షణను అందించడంతో పాటు, సంవత్సరం కాలంలోనే కానిస్టేబుళ్ళు, ఎస్ఐ, గ్రూప్-2 ఉద్యోగాల్లో అర్హత సాధించడం పట్ల ఆనందం వ్యక్తంచేసినట్లు నిర్వాహకులు కిరణ్‌కుమార్ తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే చిత్తశుద్ధితో పని చేస్తూ మరింతమందిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆశీర్వదించారని పేర్కొన్నారు.



రైట్ ఛాయిస్ కిరణ్‌ను అభినందిస్తున్న సీఎం కేసీఆర్